# జీవనోపాధులు

... భవితవ్యం

ఆగస్టు 2016

# పాఠశాల తర్వాత కెరీర్




మార్పు దిశగా గ్రామీణం ! – 7

# జీవనోపాధులు

*ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు!*

*స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!*

*రక్షా బంధన్ శుభాకాంక్షలు!*

ఒలింపిక్స్ పోటీలు కొనసాగుతున్నాయి. క్రీడాస్ఫూర్తి వర్ధిల్లాలి. దీప మనందరికీ ఒక ఆదర్శంగా ఉండాలి.

పేదరికం నుంచి బయటపడేందుకు విద్య ఒక ఖచ్చితమైన మార్గమని అంటారు. కానీ మన పిల్లలు చాలా మంది పాఠశాల వరకు వెళ్లడం లేదు. చాలా మంది పాఠశాలను దాటి ముందుకు పోలేకపోతున్నారు. దాటిన వారికి ఎక్కడికి వెళ్లాలో తెలీదు. పీహెచ్‌డీ చేయాలా? సివిల్ సర్వెంట్ కావాలా? డాక్టరా? ఇంజనీరా? లాయరా? ఛార్టెడ్ అకౌంటెంటా? జర్నలిస్టా? మేనేజరా? సామాజిక కార్యకర్తా? ఉపాధ్యాయుడా? ఇవన్నీ అందుబాటులో ఉన్న అవకాశాలైతే, ఇవి ఆమె/అతనికి అందేస్థాయిలో ఉన్నాయా? వీటిని అందుకునేంతటి స్థోమత ఆమె/అతనికి ఉందా? వీటికి కావల్సిన నైపుణ్యత ఆమె/అతనికి ఉందా? వీటిని స్వీకరించి, చేయగలిగే సామర్థ్యం ఆమె/అతనికి ఉందా? లేదా ఆమె/అతనికి ఇతర సామర్థ్యాలు ఉన్నాయా? ఒక పాలిటెక్నిక్, ఒక మెకానిక్, ఒక రిపేర్ చేసే వ్యక్తి, ఒక అసిస్టెంట్, ఒక అటెండర్? లేదా అతను/ఆమె ఒక నైపుణ్యం కలిగిన శ్రామికుడిగానే, రోజువారీ కూలీగానే సంతృప్తి చెందుతున్నారా? లేదా ఒక ఎంటర్‌ప్రెన్యూర్? లేదా కుటుంబానికి ఒక బరువుగా ఉంటున్నారా? కెరీర్ ఎంపికలో కౌన్సెలింగ్ చాలా ముఖ్యపాత్ర పోషిస్తుంది. ముందస్తు కల, దానికి సంసిద్ధం కావడం తమ వంతు పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'పాఠశాల తర్వాత కెరీర్'ను పరిశీలించింది.

గతంలో చదవనట్లైతే, దయచేసి ఇప్పుడైనా భారత రాజ్యాంగాన్ని చదవండి.

అనుబంధంలో బృహత్ ప్రయత్నం కింద – గుడ్ల విప్లవం; క్షేత్రం కింద 'సింధూ–గంగా మైదాన ప్రాంతాలు'; జీవనోపాధుల నిర్వహణ నోట్స్ కింద 'లెర్నింగ్ అండ్ విజనింగ్'ని ఇవ్వడం జరిగింది.

e–లింక్స్‌లో VCA – 'టామరిండ్ VCA ఇన్ కొండాపూర్, తెలంగాణ'; ఉపరంగం – 'ద ఫిషరీస్ సబ్–సెక్టర్ ఇన్ లైబీరియా, వెస్ట్‌ఆఫ్రికా'; e–బుక్ – ఈహెచ్ కార్ రచించిన 'వాటీజ్ హిస్టరీ'; v–బుక్ – 'బీ కీపింగ్ అండ్ హనీ ఎక్స్‌ట్రాక్షన్'ను ఇవ్వడం జరిగింది.

ఈ సంచిక చదవడం మీకు ఉపయుక్తంగా ఉంటుందని విశ్వసిస్తూ...

మీ 'జీవనోపాధులు' బృందం

**ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన అంచనాల ప్రకారం 1981–2012 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పేదరికాన్ని 2011 నాటి కొనుగోలు సామర్థ్యం ఆధారంగా లెక్కించారు. దీని ప్రకారం 131 అభివృద్ధి చెందుతున్న దేశాలు 21 అధిక ఆదాయంగల దేశాలలో 1000కి పైగా కుటుంబాలను పేదరికం కోసం సర్వే చేయగా తలసరి ఒక్కంటికి రోజుకు 1.90 డాలర్లు ఖర్చు చేస్తున్నారు.**




**చాలాసార్లు చిన్న చిన్న పనులను మనం పట్టించుకోము. కానీ ఆ చిన్న పనులు ఫలిత సాధనలో కీలక పాత్ర పోషిస్తాయి.**

**ఈ నెల జీవనోపాధులు, అనుబంధాలు మరియు ఈ–కోర్సు**












**జీవనోపాధులు** ... భవితవ్యం

ఎడిటర్ ఇన్ చీఫ్ : జి. మురళీధర్
సీనియర్ ఎడిటర్ : టి. వెంకటేశ్వర్లు
వర్కింగ్ ఎడిటర్ : యస్.లక్ష్మణ్
సంపాదక సాహచర్యం : వి. అరవింద్
: కె. ఛాయా దేవి
: కె. రమేష్

**మాతో/మాదారిలో**

ఎ. ఉమ, జి. జానకి, జి. దయానంద్, వి. దీప్తి, కె. భారతి, బి. మధుసూదన్, పి. మధుసూదన్, కె. మంజుల, కె. కృష్ణ చైతన్య, వి. మురళీధర్, టి. నిర్మల, సి. రమేష్, ఎం. రవికృష్ణ, జి. రవిందర్, ఎం. లావణ్య, ఎ. వెంకట రమణ, కె. శ్రీదేవి, ఎం. సుగుణశ్రీ

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

**అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ALPL)**

**సహకారంతో**



Contact:
Mobile: 9885499297
web: www.aksharakriti.org,
www.livelihoods.net.in
e-mail: akshara@aksharakriti.org,
jeevanopadhulu@gmail.com

**చిరునామా**
C/o. Akshara Network
for Development Support Services
HIG - II, B-12, F - 1, APHB కాలనీ
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ – 500 044


## ఈ సంచికలో...


**ప్రత్యేకం**

**ఫోకస్ : పాఠశాల తర్వాత కెరీర్** 11

సందర్భం – గనులు మరియు ఖనిజాల సవరణ చట్టం, 2016 20

నెలనెలా..

సంపాదకీయం 2

స్పందన మరియు న్యూస్ 4

జాతీయ వార్తలు 5

క్షేత్రం – **డామన్ మరియు డయ్యు** 6

సుక్షేత్రం – **డోంగ్రియా కోండ్**

మథనం – **మార్పు దిశగా గ్రామీణం !** 7

సంభాషణ – **ఆమ్‌ఆద్మీ, నిస్సహాయులు, కమ్యూనిటీ లీడర్, క్షేత్రస్థాయి కార్యకర్త** 8

అభివృద్ధి కార్యకర్త సంభాషణ 10

జీవన తంత్రం – **ఆలోచనే విజయానికి సోపానం** 21

పుస్తకాలు – క్లాసిక్ పుస్తకం : **ది కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా** 22

లేటెస్ట్ పుస్తకం : **ఫోర్జ్ యువర్ ఫ్యూచర్**

లేటెస్ట్ పుస్తకం : **బిల్డింగ్ గోల్డెన్ ఇండియ**

‘యోగ’క్షేమం 23

**ఈ-వనరులు:** 22
**విలువ గొలుసు విశ్లేషణ** : టామరిండ్ VCA ఇన్ కొండాపూర్, తెలంగాణ
**ఉపరంగం** : ద ఫిషరీస్ సబ్-సెక్టార్ ఇన్ లైబీరియా, వెస్ట్ ఆఫ్రికా
**పుస్తకం** : ఈహెచ్ కార్ – వాటీజ్ హిస్టరీ
**వీడియో** : బీ కీపింగ్ అండ్ హనీ ఎక్స్‌ట్రాక్షన్

**బృహత్ ప్రయత్నం : గుడ్ల విప్లవం**
**క్షేత్రం : సింధూ-గంగా మైదానం**
**లైవ్లీహుడ్ మేనేజ్‌మెంట్ నోట్స్ : లెర్నింగ్ & విజనింగ్**

**ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: 337 – 352**



గమనిక: ఇందులో ప్రచురించిన రచనల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి. వాటిని పత్రిక అభిప్రాయాలుగా భావించకూడదు.

# స్పందన




జులై జీవనోపాధుల పత్రికలో 'నైపుణ్యాభివృద్ధి' అనే సంచిక చాలా బాగుంది. మీ బృందానికి ధన్యవాదములు.

విక్టర్,
ప్రగతి స్వచ్ఛంద సంస్థ



'దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్ యోజన' ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నివసించే యువతకు ఉపాధి కల్పించగలదా?

## ➤➤ న్యూస్ ➤➤

### ✠ బీమా ప్రీమియం తగ్గింపు:

రాబోయే రబీ సీజన్‌లో వరి పంటకు రైతు కేవలం 1.5 శాతం మాత్రమే బీమా ప్రీమియం కింద చెల్లిస్తే చాలునని తెలంగాణ వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. రబీ సీజన్ పంట బీమాపై రాష్ట్రస్థాయి సాంకేతిక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వరి పంట బీమా కోసం రైతులు 2 శాతం ప్రీమియం చెల్లించారని తెలిపారు. రబీకి ప్రభుత్వం ప్రీమియం మొత్తాన్ని 1.5 శాతానికి తగ్గించిందని పేర్కొన్నారు. వాణిజ్య, ఉద్యాన పంటలకు 2.5 శాతం ప్రీమియం చెల్లించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 2016-17 రబీలో 11 పంటలను ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. వరి, జొన్నలు, మొక్కజొన్న, పెసలు, మినుములు, వేరుశనగ, శనగ, పొద్దుతిరుగుడు, మిరప, ఉల్లి, మామిడి పంటలను బీమా జాబితాలో ప్రతిపాదించినట్లు తెలిపారు.

### ✠ 27 కోట్లకు చేరిన హరితహారం మొక్కలు:

తెలంగాణకు హరితహారం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా సాగుతున్నది. ఇప్పటికి 27 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.

### ✠ అనుబంధ రంగాల బలోపేతంతోనే వ్యవసాయం లాభసాటి:

వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేస్తేనే రైతుకు వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (MANAGE) డైరెక్టర్ చెప్పారు.

### ✠ 35.04 లక్షల హెక్టార్లకు చేరిన సాగు విస్తీర్ణం:

తెలంగాణ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 35.04 లక్షల హెక్టార్లకు చేరింది. అన్ని పంటలకు కలిపి సాగు విస్తీర్ణం 43.43 లక్షల హెక్టార్లకుగాను ఇప్పటి వరకు 81 శాతం సాగైనట్లు వ్యవసాయశాఖ తాజా నివేదికలో వెల్లడించింది. అన్ని జిల్లాలలో కలిపి వరి ఇప్పటి వరకు 52 శాతంతో 5.11 లక్షల హెక్టార్లలో నాటు వేశారు. ఆహార ధాన్యాల సాధారణ సాగు విస్తీర్ణం 19.48 లక్షలకుగాను 99 శాతం సాగు విస్తీర్ణంతో ఇప్పటి వరకు 17.63 లక్షల హెక్టార్లలో సాగు చేశారు.

### ✠ తెలుగు రాష్ట్రాల్లో కృష్ణ పుష్కరాలు:

తెలుగు రాష్ట్రాల్లో పవిత్ర కృష్ణ పుష్కరాలు ఆగస్టు 12 శుక్రవారం రోజున ప్రారంభమై ఆగస్టు 23 మంగళవారం రోజున ముగిసాయి. ఈ పుష్కరాలలో తెలుగు రాష్ట్రాలు మరియు దేశం నలుమూలల నుండి లక్షలాది ప్రజలు పుష్కర స్నానాన్ని ఆచరించారు.

### ✠ 50 శాతం సబ్సిడీతో రెయిన్ గన్‌లు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న జిల్లాల్లో 50 శాతం సబ్సిడీతో రెయిన్ గన్‌లు పంపిణీ చేయనున్నట్లు ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి చెప్పారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పంటలను కాపాడతామని చెప్పారు.

### ✠ 'అనంత'కు రూ.6,554 కోట్ల ప్యాకేజీ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపురంలో 70వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా ఎన్టీఆర్‌కు అత్యంత ఇష్టమైన జిల్లా అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయం మేరకు అనంతపురం జిల్లాను అభివృద్ధి చేయడానికి తాను బాధ్యతను తీసుకుంటున్నట్లు చెప్పారు. అందుకుగాను ముఖ్యమంత్రి రూ.6,554 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని అనంతపురం జిల్లాకు ప్రకటించారు. ఈ ప్యాకేజీ ద్వారా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

(మూలం: ఈనాడు, నమస్తే తెలంగాణ) ✷

# జాతీయ వార్తలు

### ✠ దిశ పర్యవేక్షణలో 28 ప్రభుత్వ పథకాలు:

ఎంపీల నేతృత్వంతో ఏర్పాటయ్యే జిల్లా స్థాయి మౌలిక సదుపాయాల పథకాల సలహా (దిశ) కమిటీలు 28 కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు తీరును పర్యవేక్షించనున్నాయి. ఇందులో అన్ని పార్టీల ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. నిజానికి జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీలను పునర్వ్యవస్థీకరించి 'దిశ'లుగా మార్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు గడువు ప్రకారం పూర్తయ్యేట్లు దిశ చూడాల్సి ఉంటుంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియాలను కూడా దిశ పర్యవేక్షణలో పరిధిలో చేర్చారు.

### ✠ రూ.232 కోట్లతో ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమం:

అంటువ్యాధులు కానీ మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాలు, క్యాన్సర్ వంటి వాటిని ప్రారంభదశలోనే గుర్తించి నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. తొలివిడతగా రూ.232 కోట్లు వెచ్చిస్తారు. ప్రతి రాష్ట్రంలో కనీసం 2 లేదా 3 ఉండేలా 100 జిల్లాలను ఎంపిక చేసి ఈ ఏడాది ఆఖరు నాటికి ఆయా వ్యాధులపై ఇంటింటి పరిశీలన జరపడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 2017లో వీటికి అదనంగా మరిన్ని జిల్లాలను కలుపుతారు. కేంద్ర ఆరోగ్య మిషన్‌లో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందుకుగాను 60 శాతం నిధులను సమకూరిస్తే, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరిస్తాయి. ఇంటింటి పరిశీలనకు అవసరమయ్యే సామాగ్రిని సమకూరుస్తూ ఆశావర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఒక అధ్యయనం ప్రకారం భారత్‌లో 35 శాతం మరణాలు ఇలాంటి వ్యాధుల వల్లే సంభవిస్తున్నాయి. ఇలాంటి వ్యాధులను నియంత్రించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది.

### ✠ కష్టకాలంలోను పెరిగిన పంట ఉత్పత్తి:

దేశ వ్యవసాయరంగం కష్టకాలంలోనూ మంచి దిగుబడులు సాధిస్తోంది. 2015-16కి సంబంధించి కేంద్ర వ్యవసాయశాఖ విడుదల చేసిన నాలుగో ముందస్తు అంచనాల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు 252.22 మిలియన్ టన్నులకు చేరనున్నాయి. 2014-15తో పోలిస్తే ఇది 0.20 మిలియన్ టన్నులకు అధికం. గత ఏడాది వర్షాలు తగ్గినా, జలాశయాల్లో తగినంత నీటినిల్వలు లేకపోయినా దిగుబడులు పెరిగాయని వ్యవసాయ శాఖ పేర్కొంది. తాజాగా విడుదల చేసిన అంచనాల్లో ఒక్క గోధుమ దిగుబడి తప్ప మిగతా అన్ని పంటల ఉత్పత్తి గతం కంటే తగ్గింది.

### ✠ 58 లక్షల పింఛనుదారుల ఖాతాలు జన్‌ధన్ యోజనతో అనుసంధానం:

దాదాపు 58 లక్షల పింఛనుదారుల బ్యాంకు ఖాతాలను ప్రధామంత్రి జన్‌ధన్ యోజన(పీఎంజేడీవై) కింద అనుసంధానం చేయడానికి కేంద్రం యోచిస్తోంది. దీని సాధ్యాసాధ్యాలపై పరిశీలించాలని కేంద్ర సిబ్బంది, పౌరవ్యవహారాలు, పింఛన్ల మంత్రిత్వశాఖను క్యాబినెట్ సచివాలయం కోరింది. ఇంతకుముందు ఆధార్ సంఖ్యను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయాలని సదరు బ్యాంకులను ప్రభుత్వం కోరింది. మార్చి 31, 2017 నాటికి ప్రభుత్వం నుంచి పొందే అన్ని రకాల రాయితీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల ఖాతాలకే నేరుగా జమ కావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి విదితమే. దీన్నే కేంద్రం ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీగా వ్యవహరిస్తోంది.

### ✠ అమృత్ ప్రణాళికలకు ఆమోదం - రూ.4,404 కోట్ల పెట్టుబడిల్ని ఆమోదించిన పట్టణాభివృద్ధిశాఖ:

పట్టణ ప్రాంతాల్లో సౌకర్యాల మెరుగదలకు కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2016-17 సంవత్సరంలో రూ.4,404 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నీటి సరఫరా, మురుగు, వర్షంనీటి పారుదల సౌకర్యాల మెరుగుదల, పట్టణ రవాణా, హరిత ప్రాంతాల ఏర్పాటు కోసం ఈ నిధుల్ని వెచ్చించనున్నారు. అటల్ పట్టణ పునరుజ్జీవ, పరివర్తన మిషన్ (అమృత్) పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ సౌకర్యాల్ని అభివృద్ధి చేయనున్నారు. మురుగు నీటిశుద్ధి నెట్‌వర్కుల అభివృద్ధికి రూ.1,146 కోట్ల వెచ్చించనున్నారు. ఈ మేరకు 8 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల రాష్ట్రస్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళికలకు (ఎస్ఏఏపీ) పట్టణాభివృద్ధిశాఖ ఆమోదం తెలిపింది. కేంద్రసాయంగా రూ.2,085 కోట్లు అందించనుంది. అమృత్ పథకం కింద ఇప్పటివరకూ మొత్తం రూ.44,401 కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్ళ కోసం అమృత్ కార్యాచరణ ప్రణాళికలకు ఈ ఏడాదిలోనే ఆమోదించింది.

### ✠ పోషకాహారలోపం నివారణ దిశగా కేంద్రం అడుగులు:

దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారుల్లో పోషకాహారలోపం సమస్యను త్వరితగతిన అధిగమించడానికి కేంద్రం నడుం బిగించింది. ఇందుకోసం 'సమీకృత శిశు అభివృద్ధి (ఐసీడీఎస్)' పథకంలో మార్పులు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత మంత్రిత్వశాఖలతో ఇప్పటికే చర్చలు ప్రారంభించినట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. మహిళలు, చిన్నారుల శ్రేయస్సు కోసం రూపొందించాల్సిన ప్రణాళికలపై ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల్లోన్ని మహిళా, శిశు సంక్షేమశాఖల కార్యదర్శులు పాల్గొన్నట్లు తెలిపాయి. అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు, పర్యవేక్షకులకు ట్యాబ్‌లు అందజేయడం ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ఐసీడీఎస్ పథకాన్ని మరింత మెరుగ్గా పర్యవేక్షించాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు వివరించాయి.

### ✠ భారీగా పెరిగన పప్పు దినుసుల సాగు:

ఈ ఖరీఫ్ సీజన్‌లో పప్పు దినుసుల సాగు భారీగా పెరిగింది. గత ఏడాది కంటే ఈసారి దాదాపు 36 వేల హెక్టార్లలో వీటి సాగు పెరిగినట్లు కేంద్ర వ్యవసాయశాఖ వెల్లడించింది. మిగతా పంటల సాగు కూడా గత ఏడాది కంటే ఈసారి 54.19 వేల హెక్టార్ల మేర పెరిగింది. చెరుకు, జనుము, పత్తి మినహాయించి మిగతా అన్ని పంటల సాగు గత ఏడాది కన్నా మెరుగుపడింది.

### ✠ 8 వేల గ్రామాలకు విద్యుద్దీకరణ లక్ష్యం:

ఈ ఆర్థిక సంవత్సరంలో దేశంలో 8 వేలకు పైగా గ్రామాలకు విద్యుత్తు వెలుగులు రానున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 8,360 గ్రామాల్లో విద్యుద్దీకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి తెలిపారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ ప్రణాళికను 12 మైలురాళ్ళుగా విభజించుకొని అంచెలంచెలుగా సాధిస్తున్నామని తెలిపారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తయ్యేందుకు బహుళ స్థాయి పర్యవేక్షణ విధానం అవలంభిస్తున్నట్లు మంత్రి చెప్పారు. (మూలం: ఈనాడు) ✷

## డామన్ & దయ్యు



Map of Daman and Diu

డామన్ & దయ్యు భారతదేశంలో ఉన్న 7 కేంద్రపాలిత ప్రాంతాలలో ఒకటి. ఇది 2వ చిన్న కేంద్రపాలిత ప్రాంతం. ఇది రెండు జిల్లాలను కలిగి ఉంది. అవి - డామన్ మరియు దయ్యు జిల్లాలు. దీని రాజధాని డామన్. ఈ కేంద్రపాలిత ప్రాంతం భారతదేశ యొక్క పశ్చిమ తీరం వైపు ఉంటుంది.

డామన్ & దయ్యు ప్రాంతాలు రెండు భాగాలుగా ఉంటుంది. ఈ రెండు భాగాలు సుమారు 700 కి.మీ॥ దూరం కలిగి ఉంటాయి. డామన్ & దయ్యు మొత్తం 122 కి.మీ॥ల విస్తీర్ణం కలిగి ఉంది. డామన్ విస్తీర్ణం 72 కి.మీ॥లు కాగా, దయ్యు 40 కి.మీ॥లు కలిగి ఉంటుంది.

19 డిసెంబర్ 1961లో గోవా పోర్చుగల్ పాలన నుండి విముక్తి పొందిన తరువాత డామన్ & దయ్యు గోవాలో భాగంగా ఉండేది. 30 మే 1987లో గోవా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత డామన్ & దయ్యు కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడింది.

డామన్ జిల్లా ముంబాయికి 200 కి.మీ॥ల దూరంలో ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, తూర్పున గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ జిల్లా సరిహద్దుగా ఉంది. డామన్ జిల్లా మధ్య భాగం నుండి గంగానది ప్రవహిస్తుంది. ఇది మోటి డామన్ మరియు నాని డామన్ అను రెండు ప్రాంతాలుగా ఏర్పడింది. దయ్యు గుజరాత్ ద్వీపంలో దక్షిణ భాగానా ఉంటుంది.

ఈ కేంద్రపాలిత ప్రాంతం రాష్ట్రపతి చేత నియమింపడిన పాలనా అధికారితో పాలించబడుతుంది. ఈ ప్రాంతంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,42,911. ఇక్కడ ప్రతి 1000 మంది పురుషులకు 618 స్త్రీలు ఉన్నారు. భారతదేశంలో ఇదే అత్యంత అల్ప పురుష, స్త్రీ నిష్పత్తి. ఈ ప్రాంత అధికార భాష హిందీ. దీంతోపాటు గుజరాతి భాషను కూడా మాట్లాడతారు. కొంతమంది మరాఠి మరియు ఇంగ్లీష్ కూడా మాట్లాడతారు. ఇక్కడ హిందూ మతం ఎక్కువగా ఉంది. కొంతమంది క్రిస్టియన్లు మరియు ముస్లింలు ఉన్నారు. ప్రజలు మతాలకనుగుణంగా పండుగలు జరుపుకుంటారు. వీరు ఎక్కువగా గుజరాత్ ఆచార, సాంప్రదాయాలను పాటిస్తారు.

ఈ ప్రాంతం సంవత్సర వర్షపాతం 1687 మి.మీ. డామన్ గంగా ప్రాజెక్టు గుజరాత్, గోవా, డామన్ & దయ్యు మరియు దాద్రా నగర్ హవేలీ యొక్క ఉమ్మడి ప్రాజెక్టు. ఈ ప్రాంతంలో రైతులు వరి, రాగి, వేరుశనగ, పప్పు ధాన్యాలు, చిక్కుడు, గోధుమలు మరియు పండ్ల పంటలైన అరటి, సపోట, మామిడి వంటివి సాగు చేస్తారు. ఈ ప్రాంతం యొక్క సాగుభూమి 3727 హెక్టార్లు ఉంది. నీటిపారుదల ఉండటం వలన ఇక్కడి రైతులు రెండు పంటలను పండిస్తూ మరియు పంటల దిగుబడి కూడా పెరుగుతుంది. చేపల వేట కూడా ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన జీవనోపాధి. జాలర్లకు ప్రభుత్వం యంత్రాల పడవలు మరియు ఇతర వస్తువులు కూడా అందించింది. ముఖ్యమైన పశుసంపద ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు. ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా కూడా ఉండి ఇక్కడి ప్రజలకు జీవనోపాధులను కల్పిస్తుంది. వేసవిలో ఇక్కడ చల్లగా ఉంటుంది. ఇక్కడ ముఖ్యమైన పరిశ్రమ ప్రాంతాలు సోమనాథ్, డభెల్, భీర్‌పూర్, కడియ.

ఈ ప్రాంతంలో దాదాపు 535 పరిశ్రమలు చిన్న తరహా పరిశ్రమలు భాగంగా నమోదు చేయబడ్డాయి. ✷



## డోంగ్రియా కోండ్



డోంగ్రియా కోండ్ అను ఆదిమ గిరిజన తెగలు ప్రధానంగా భారతదేశంలోని ప్రధానంగా ఒడిషా రాష్ట్రంలో పలు జిల్లాలైన రాయగడ్, కోరాపుట్, కలహండిలలో నివసిస్తున్నారు. ముఖ్యంగా వీరు నియమగిరి శ్రేణులలో నివసిస్తున్నారు. వీరు తమను తాము 'జర్నియా' అను పిలుచుకుంటారు. ఎందుకంటే వీరు 'జరానా' ప్రాంతంలో నివసిస్తున్నారు కాబట్టి.

ఈ గిరిజనుల జీవితం అడవులతో ముడిపడి ఉంటుంది. ముఖ్యంగా వీరు అటవీ ఉత్పత్తులతో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరి ఆరాధ్య దైవం నియమరాజా. వీరు నివసించే నియమగిరి శ్రేణులు 4 వేల మీటర్ల ఎత్తులో ఉంటుంది.

డోంగ్రియా కోండ్‌లు తమదైన ప్రత్యేక సంస్కృతిని, ఆచారాలను, సాంప్రదాయాలను, భాష, బంధుత్వంను కలిగి ఉంటారు. ఈ నిస్సహాయ గిరిజనుల జీవితాలు అడవులతో ముడిపడి ఉండటం వల్ల అటవీ సంబంధ వ్యవసాయంను చేస్తున్నారు. వీరు కుయి, కువి అను రెండురకాలైన భాషలు (ప్రోటో ద్రావిడియన్ వ్యాకరణం) మాట్లాడతారు.

వీరు మత సంబంధిత ఆచారాలు నియమగిరి శ్రేణులకు సంబంధించినవై ఉన్నాయి. వీరు ధరించే దుస్తులు, నగలు, టటూలు, కేశాలంకరణ, ముక్కు-చెవులకు ప్రత్యేకమైన రింగ్‌లను కలిగి ఉంటారు. వీరు అడవులలో లభించే మొక్కలు, జంతువులకు సంబంధించి అపారమైన అనుభవాన్ని కలిగి ఉంటారు. ఈ అడవులలో లభించే మొక్కల వేర్లు, దుంపలు, అరుదైన ఔషధ మూలికలు సేకరిస్తారు. అవి కీళ్ళనొప్పులు, విరోచనాలకు, విరిగిన ఎముకలకు, మలేరియా, పాము/విషపురుగుల కాటు నివారణకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

ఈ డోంగ్రియా కోండ్‌లు అడవులతో మమేకమై సహజీవనం చేస్తూ, అటవీ సంబంధిత ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఇలాంటి ఆదిమ గిరిజనుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ఈ గిరిజనుల అభివృద్ధికై పలురకాలైన పథకాలు తీసుకొచ్చాయి.

గిరిజనులు సంప్రదాయకంగా పోడువ్యవసాయం సాగుచేస్తుండగా ప్రభుత్వం గిరిజన అభివృద్ధికై పోడువ్యవసాయంకు బదులుగా తోట పంటల సాగును ప్రవేశపెట్టారు. ముఖ్యంగా నారింజ, నిమ్మ, అల్లం మరియు అరటి తోటలు సాగుచేస్తున్నారు. దీనితోపాటు కూరగాయలు, వరిని పండిస్తున్నారు. గిరిజనులు కొండ/వాలు ప్రాంతాలలో ఈ విధంగా పండించడం వల్ల ఆదాయాన్ని పొందగలుగుతున్నారు. అదేవిధంగా సాధు జంతువులను మచ్చిక చేసుకొని జీవిస్తున్నారు.

గత 10 సం॥రాలుగా 8 వేలకు పైగా గిరిజనులు వేదాంత రిసోర్స్ అను కార్పోరేట్ కంపెనీ భయం గుప్పెట్లో బ్రతుకును వెళ్ళదీస్తున్నారు. ఎందుకనగా ఇక్కడి నియమగిరి శ్రేణులలో దాదాపు 2000 బి॥ డాలర్ల విలువైన బాక్సైట్ ఖనిజ నిక్షేపాలు కలవు. ఇట్టి నిక్షేపాల వెలికితీతలో ఈ గిరిజనులు తమ జీవనోపాధులను తమ అస్థిత్వంను కోల్పోయే స్థితిలో నేడు ఉన్నారు. ఇట్టి మైనింగ్ కార్యక్రమాలు వల్ల గిరిజనుల జీవితాలను శాశ్వతంగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాద స్థితిలో ఉన్నారు. అందువలన వీరిని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ✷

# మార్పు దిశగా గ్రామీణం !

*ఫ్రెండ్‌షిప్‌డే శుభాకాంక్షలు! స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు! రక్షా బంధన్ శుభాకాంక్షలు!*

GST బిల్లు రాజ్యసభ, లోక్‌సభల్లో ఆమోదం పొందింది. ప్రస్తుతం అది వివిధ రాష్ట్రాల అసెంబ్లీలలో కూడా ఆమోదం పొందుతోంది.

రియో ఒలింపిక్స్– 2016 కొనసాగుతున్నాయి. దీపా కర్మాకర్ మనమందరం గర్వించేట్లుగా చేసింది.

కాశ్మీర్‌లో కర్ఫ్యూ కొనసాగుతోంది.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ – “.. వందలాది స్మార్ట్ సిటీలు, పట్టణాలు, గ్రామాలు నిర్మిస్తున్న మనం ఒక సంవేదనాపూరిత సమాజంగా ఉండాలి” అని సూచించారు.

ప్రధాని ఎర్రకోటపై నుంచి ప్రసంగిస్తూ – యువతకు నైపుణ్యం, వివిధ ఆరోగ్య/చికిత్సా పథకాలు, ODF, పరిశ్రమలు, దుకాణాలు, అందరికీ బ్యాంక్ అకౌంట్లు, మార్పు మొదలైన వాటి గురించి మాట్లాడారు. ఆయన 2025–26 నాటికి పేదరికం లేని భారతదేశం గురించి మాట్లాడి ఉండాల్సింది. స్వయం సహాయక సంస్థలలో ఉన్న 150 మిలియన్ పేద మహిళల గురించి మాట్లాడి ఉండాల్సింది. NRLM మరియు NULMలను NLMలో కలిపేయడం గురించి మాట్లాడి ఉండాల్సింది. కోర్ NLMలో సబ్‌మిషన్‌తో జోడించిన ఒకే జీవనోపాధి మరియు ఉపాధి సబ్‌మిషన్ గురించి మాట్లాడి ఉండాల్సింది.

గ్రామీణ పేదరిక తగ్గింపు, జీవనోపాధుల మెరుగు, మార్పు కోసం ఏమి అవసరం?

- దానిని ఒక దీర్ఘకాలిక అజెండాగా గుర్తించి దానిలో మన పాత్ర ఒక ఉత్ప్రేరకంలాంటిదని గుర్తిద్దాం.
- జాతీయ, రాష్ట్రస్థాయిలో ఒక మార్గదర్శకుల బృందాన్ని తయారు చేద్దాం, ఇప్పుడే.
- ప్రతి జిల్లా/ఉపజిల్లాస్థాయిలో గ్రామీణ మార్పుకోసం పనిచేసే నాయకున్ని నియమిద్దాం. అతను/ఆమె సమర్థంగా పని చేయడానికి అవసరమైన సహకారాన్ని అందిద్దాం. అతను/ఆమెకు కొంత ఉత్ప్రేరకంగా, వెసులుబాటు ఉండే నిధులు అందుబాటులో ఉండేలా చేద్దాం. అతను/ఆమెకు ఇతర నిధులు కూడా అందుకోవచ్చు.
- ప్రతి జిల్లా/ఉప జిల్లాలో 5–6 మంది సభ్యుల బృందాలు (లేదా బృందం) ప్రజలతో కలిసి ఉంటూ, వారి పరిస్థితిని అర్థం చేసుకుని, 3Rలతో పాటు నాయకత్వ, సులభతరం చేసే సామర్థ్యాలు కలిగిన జీవితంలోని వివిధ రంగాలు, వర్గాలకు చెందిన సుమారు 100 మంది స్థానిక ప్రజలను గుర్తించి, వారిని బృందాలుగా ఏర్పాటు చేద్దాం. వారిలో ఎక్కువ మంది మహిళలే ఉంటారు. (వీరిని స్థానిక మార్గనిర్దేశకులు/రిసోర్స్ పర్సన్స్ అని పిలవచ్చు)
- వారిని తీసుకుని, వారికి అవసరమైన వాటిని అందిద్దాం. బహుశా వారికి ఒక ఐదారు నెలల ఉత్పాదకాలు, సమ్మిళితం, ఇతరులతో సంబంధాలు, అప్రెంటీస్‌షిప్, లక్ష్యనిర్దేశిత మార్గదర్శకత్వం మరియు క్షేత్రస్థాయిలో పని చేసే బృందం అవసరం ఉండవచ్చు. ఇదే సమయంలో మనకు ఉపజిల్లా/ బ్లాకులోని కొన్ని ఎంపిక చేసిన గ్రామాల (10–15%) గురించి లోతైన అవగాహన ఏర్పడుతుంది. సమ్మిళిత, పరిపూర్తికై ప్రజా సమీకరణకు సహకారం జనరిక్ IOPలు. సహకారం, సామర్థ్యం కలిగిన నేతలను, బహుశా ప్రతి గ్రామానికి ఐదారు మందిని (అనేక మంది స్క్రీనింగ్ అనంతరం) (వీరిని స్థానిక యానిమేటర్లు,లీడర్లుగా పేర్కొనవచ్చు) గుర్తించడం జరుగుతుంది.
- ఈ లీడర్లందరికీ ఒక సమగ్ర, సమిష్టి విజన్–ప్లానింగ్–లీడర్‌షిప్–మేనేజ్‌మెంట్ మాడ్యూల్ అందేలా చూడాలి. అవి మరిన్ని గ్రామాలు మన పరిధిలోకి వచ్చేందుకు ఉపయోగపడతాయి.
- క్రమంగా, ఒక ఏడాది అలా గడిస్తే, మనం ప్రతి ఉపజిల్లా/బ్లాక్‌లోని అన్ని గ్రామాల్లో ఉంటాం.
- రెండో ఏడాది ప్రారంభం నాటికి మనం మొదట పరిపూర్తి, సమ్మిళిత మహిళల సమీకరణను గమనించవచ్చు. ఆ తర్వాత మిగతా అందరి (కౌమారదశలోని బాలికలు, యువత, రైతులు, చేతివృత్తులవాళ్లు, ఇతర భాగస్వాములు) సామర్థ్య నిర్మాణం వేగం పుంజుకుంటుంది.
- ఆ తర్వాత క్రమక్రమంగా పంచాయితీరాజ్ సంస్థల నాయకత్వం, క్షేత్రస్థాయి ప్రజా సేవ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పౌర సామాజిక కార్యకర్తలు కూడా స్పందించేలా చేయవచ్చు.
- ప్రజలు తమంతట తామే తమ పరిస్థితిని అంచనా వేసుకోనివ్వండి (తమ వ్యక్తిగత జీవితం, కుటుంబ, బృంద, గ్రామం మొ.వి.) LEAPలు మరియు విలువ గొలుసు సమీక్షను ప్రారంభించవచ్చు. కుటుంబం, బృందం, గ్రామస్థాయిలో ప్రణాళికలు రూపొందించవచ్చు. పేదరిక నిర్మూలన ప్రణాళికలు, ఏకీకరణ ప్రణాళిక రూపొందించడం మొదలైనవి కూడా చేపట్టవచ్చు.
- ఆయా సంస్థలు భవిష్యత్‌లోకి పరికించి, ముందుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. అవి కుటుంబస్థాయిలో, బృంద స్థాయిలో సూక్ష్మ ప్రణాళికలు, గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక, MGNREGS, GPDP, వాటర్‌షెడ్లు, NRLM, నైపుణ్యాలు, సుస్థిర జీవనోపాధులు (వ్యవసాయం, పాడి పరిశ్రమ, పశుగణం, మత్స్యపరిశ్రమ, అటవీ మరియు కలపేతర జీవనోపాధుల సేకరణ, చేతివృత్తుల జీవనోపాధులు, సూక్ష్మ పరిశ్రమలు మొ.వి.) బ్యాంకులు, SC/ST/BC ఉపప్రణాళిక మొ.వి. వాటి కోసం ప్రణాళికలు రూపొందించే బాధ్యతను తీసుకోనివ్వండి.
- జీవనోపాధి సమిష్టి సంఘాలు, సామాజిక సమిష్టి సంఘాల కోసం డిమాండ్ పెరిగి, వాటి వ్యాపార ప్రణాళికలను తయారు చేయాలి. వినియోగదారుని నుంచి ఉత్పత్తిదారునికి చేరే సొమ్ము శాతం వాటా పెరుగుతుందా?
- కొనుగోళ్లు, అమ్మకాలు, విలువ జోడింపు, సేవలు మొదలైన వాటి సమిష్టీకరణ ప్రారంభం కావాలి.
- ఏకీకరణ, భాగస్వామ్యాల ద్వారా వాటికి సహకారం అందాలి.
- గ్రామాలు సుసంపన్నత కొరకు ప్రణాళికలు రూపొందించుకొని వాటిని నిజం చేసుకొనే దిశగా కదలాలి.
- ఉద్యోగాలు లేదా పరిశ్రమల స్థాపనకు అవసరమైన నైపుణ్యాలపై యువతకు కౌన్సెలింగ్ ఇవ్వాలి.
- విశ్వసనీయ సమాచార పోర్టల్/వెబ్ చానెల్ ఉండాలి. ఆ ఛానెల్ సమాజంలోని వివిధ బృందాలకు విశ్వసనీయ సమాచారాన్ని/విజ్ఞానాన్ని అందజేయాలి. వీడియోలు, ఆడియోలు, బొమ్మలు, చిత్రపటాలు, పుస్తకాలు మొదలైనవి గ్రామంలోని అన్ని రిసోర్స్ సెంటర్లలో అందుబాటులో ఉండాలి.
- మార్పులో భాగంగా గ్రామాలు/క్లస్టర్లు (కనీసం 50%) పేదరికం లేని ఆదర్శ గ్రామాలుగా తయారు కావాలి.

**జి. మురళీధర్**

## ఆమ్ ఆద్మీ సంభాషణ

### పిల్లలకు ఉన్నత విద్యను అందించాలి...

**మీ గురించి మరియు మీ కుటుంబం వివరాలు తెలపండి?**



నా పేరు దుద్యాల వెంకన్న, వయస్సు 40 సం။రాలు. నా స్వస్థలం సూర్యాపేట పట్టణం, నల్గొండ జిల్లా. నేను 5వ తరగతి వరకు మాత్రమే చదివాను. ఆ తర్వాత ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువును కొనసాగించ లేకపోయాను. మా కుటుంబంలో నేను, నా భార్య, ఇద్దరు కుమారులు, నా తల్లి మరియు చెల్లెలు కలిసి ఉంటాము. నా భార్య ఒక హోటల్‌లో వంట మనిషిగా పనిచేస్తుంది. అందుకుగాను ఆమె నెలకు రూ.7 వేలు సంపాదిస్తుంది. నా తల్లి ఫంక్షన్లలో సహాయకారిగా పనిచేస్తుంది. నా చెల్లెలు మానసిక వికలాంగురాలు కాబట్టి ఏం పనిచేయదు. నా పెద్ద కొడుకు డిగ్రీ చదువుతున్నాడు మరియు చిన్న కొడుకు 10వ తరగతి చదువుతున్నాడు. నా తండ్రి ఆరు సం။రాల క్రితం అనారోగ్యం వల్ల చనిపోయాడు.

**ప్రస్తుతం మీరేమి పనిచేస్తున్నారు?**

నేను ప్రస్తుతం సూర్యాపేటలోని ఒక హార్డ్‌వేర్ షాపులో సహాయకుడిగా పనిచేస్తున్నాను. నా పనివేళలు: ఉ.9గం॥ల నుండి రా.8గం॥ల వరకు. ఈ పనికిగాను నేను రూ.7 వేలు జీతంగా పొందుతున్నాను. నా పనిలో భాగంగా ప్రతిరోజు హార్డ్‌వేర్ వస్తువులను షాపులో అమర్చడం మరియు వినియోగదారులకు వస్తువులను చూపించడం, రోజు షాపును ఊడ్చడం, వస్తువులను ఒక క్రమంలో పెట్టడం మరియు వాటిని ప్యాక్ చేయడం చేస్తుంటాను.

**మీరు గతంలో ఏమి చేసేవాడివి?**

నేను గతంలో పెయింటర్‌గా పనిచేసేవాడిని. పెయింటర్‌గా చేసేటప్పుడు అనుకోకుండా క్రింద పడటంతో నాకు గాయాలయ్యాయి. ఆ కారణంగా ఆ పనిని వదిలేశాను. తర్వాత హార్డ్‌వేర్ షాపులో పని దొరికడంతో ఈ పనిని చేస్తున్నాను.

**నీవు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

నాకు ఆర్థికపరమైన సమస్యలు ఉన్నాయి. నేను మా ఇంటి నిర్మాణం కొరకు ఒక రూ.100,000లను బంధువుల నుండి అప్పు చేశాను. ఇప్పటి వరకు రూ.60,000లు తీర్చాను. మిగతా అప్పును తీర్చాలి. అంతేగాకుండా నా భార్య అనారోగ్యానికి రూ.30 వేలు అప్పు చేశాను. అది కూడా తీర్చాలి. మాకు వచ్చే జీతాలు మా కుటుంబ పోషణకే సరిపోవడం లేదు.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులను పొందాను. నా పిల్లలు స్కాలర్‌షిప్‌లు పొందుతున్నారు. మరియు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లును కూడా కట్టుకున్నాను.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నా పిల్లలకు ఉన్నత విద్యను అందించడం, మరియు నాకున్న అప్పులను తీర్చేయాలి. ✸

## నిస్సహాయుల సంభాషణ

### నా చివరి రోజుల్లో సహాయం కావాలి...

**మీ గురించి మరియు కుటుంబ నేపథ్యం చెప్పండి?**



నా పేరు కురువ నారాయణమ్మ, వయస్సు 70 సం။రాలు. నా సొంతూరు పైపాడు, వడ్డేపల్లి మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను నిరక్షరాస్యురాలిని. నాకు ముగ్గురు కొడుకులు మరియు ఇద్దరు ఆడపిల్లలు. చిన్న కొడుకు తన 20వ ఏట పాముకాటుతో చనిపోయాడు. మిగిలిన వారందరికి పెళ్ళిళ్లు చేశాను. నా భర్త 30 సం॥రాల క్రితం మందు/కల్తీ కల్లు తాగడంతో చనిపోయాడు.

నేను నా చిన్నకొడుకు కుటుంబంతో ఉంటున్నాను. నా చిన్న కొడుకు, కోడలు మరియు వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నాము. నా చిన్న కొడుకు వ్యవసాయం చేస్తుంటాడు. కోడలు ఆయనకు సహాయం చేస్తుంది. మరియు అప్పుడప్పుడు వ్యయసాయ కూలీపనులకు కూడా వెళ్తుంది. నా మనవలు చదువుకుంటున్నారు.

**మీరు ఏం చేస్తున్నారు?**

నేను వ్యవసాయ కూలీని. ప్రస్తుతం నేను కొన్ని రోజులుగా విరామం తీసుకుంటున్నాను. కారణం నా పెద్ద కొడుకు యొక్క కూతురు ప్రసూతి అవడం వలన నేను చిన్నకొడుకు ఇంట్లో పనులను ఉ.11గం.ల వరకు చేసి, ఆ తరువాత నా పెద్దకొడుకు ఇంటికి వెళ్ళి నా మనవరాలిని మరియు ఆమె కొడుకును చూసుకోవడానికి వెళ్తున్నాను. సాయంత్రం మళ్ళీ చిన్నకొడుకు ఇంటికి వెళ్ళి అక్కడ త్రాగేనీరు తీసుకరావడం, చెట్లకు నీళ్ళు పోయడం, వంట పాత్రలను కడగడం మరియు ఇంటిని శుభ్ర పరచడం చేస్తుంటాను.

**మీరు గతంలో ఏం పనిచేసేవారు?**

నేను గతంలో వ్యవసాయ కూలీ పనులు చేసేదానిని. నేను వ్యవసాయ కూలీగా విత్తనాలు వేయడానికి, నాట్లు వేయడానికి, కలుపు తీయడానికి పత్తి ఏరడానికి మరియు మిరప తెంపడానికి మొ.వి. పనులకు వెళ్ళేదానిని. నాకు రోజుకు కూలీ రూ.100 నుండి 200ల వరకు ఉండేది.

**మీరు స్వయం సహాయక సంఘాల(SHG)లో ఉన్నారా?**

లేదు. నేను గతంలో SHGలో సభ్యురాలిగా ఉన్నాను. నా వయస్సు 70 సం။రాలు కాబట్టి వృద్ధులకు SHGలో స్థానం లేదు.

**మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?**

నేను వృద్ధురాలిని కావడం వలన నా కుటుంబం నన్ను సరిగ్గా చూసుకోవడం లేదు. నాకు ఆరోగ్య మరియు ఆర్థికపరమైన సమస్యలు ఉన్నాయి.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

ప్రభుత్వం నుండి ఓటర్‌కార్డు, రేషన్ కార్డు మరియు ఆధార్‌కార్డులను పొందాను. మరియు వృద్ధాప్య పింఛను కింద నెలకు రూ.1000లు పొందుతున్నాము. గతంలో పింఛను రూ.200లు ఇచ్చేవారు.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

నాకు భవిష్యత్ కోరికలు ఏమిలేవు. కానీ, నా చివరి రోజుల్లో కుటుంబం నుంచి నాకు సహాయం కావాలి. ✸

## కమ్యూనిటీ లీడర్ సంభాషణ

### సంఘాల అభివృద్ధే నా ధ్యేయం...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు రాళ్ళబండి మంజుల, వయస్సు 31 సం॥రాలు. నా స్వస్థలం అవుషాపూర్ గ్రామం, ఘట్కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాను. దూరవిద్యా ద్వారా తదుపరి చదువు చదవాలను కుంటున్నాను. నా కుటుంబంలో నేను, నా భర్త, ఇద్దరు కొడుకులతో కలిసి ఉంటాను. నా భర్త కార్పెంటర్ (వడ్రంగి) పనిచేస్తుంటాడు. మాకు సొంతంగా కార్పెంటరీ షాపు ఉంది. మా పిల్లలు చదువుకుంటున్నారు.

**మీరు ఏం పనిచేస్తారు?**

నేను ప్రస్తుతం అవుషాపూర్-2వ గ్రామైక్య సంఘం(VO)నకు అధ్యక్షురాలిగా 2013 నుండి ఉన్నాను. అంతేగాకుండా బుక్‌కీపర్‌గా కూడా పనిచేస్తున్నాను. మరియు రమణ స్వయం సహాయక సంఘాని(SHG)కి 2008 నుండి అధ్యక్షురాలిగా ఉన్నాను.

VO అధ్యక్షురాలిగా నా బాధ్యతలు: ముఖ్యంగా VO సమావేశంను నిర్వహిస్తాను. కార్యవర్గం మరియు VO సభ్యులతో ఎజెండాను రూపొందించడం, ఆ సమాచారాన్ని సభ్యులకు చెప్పడం. నేను ప్రతినెల 22వ తేదీన ఘట్కేసర్ మండల మహిళా సమాఖ్య (MMS) సమావేశంలో పాల్గొంటాను. బుక్‌కీపర్‌గా 30 SHGలకు పుస్తకాలు రాస్తుంటాను. దానికిగాను ప్రతి SHG రూ.100లు చెల్లిస్తారు.

**మీ VO మరియు SHGలగురించి చెప్పండి?**

మా గ్రామంలో 2 VOలు ఉన్నాయి. మా VOలో 30 SHGలు ఉన్నాయి. అందులో 345 సభ్యులు ఉన్నారు. 2013లో VO, 2008లో SHGలు ఏర్పడినాయి. మా VOలో 4 ఉపకమిటీలు ఉన్నాయి. అవి: 1. జెండర్‌కమిటీ, 2. ఇన్సూరెన్స్ కమిటీ, 3. స్త్రీనిధి కమిటీ, 4. బ్యాంకు లింకేజీ కమిటీ. మా VO 'B' గ్రేడ్ కలిగి, SHGలు 'A'లు కలిగి ఉన్నాయి.

**మీరు ఏమైనా శిక్షణలు తీసుకున్నారా?**

నాయకత్వం మీద, సభ్యుల విధులు, VO నిర్వహణ, ఆర్థిక పరమైన అంశాలు, పుస్తక నిర్వహణ, SHG అభివృద్ధి మొ.వి. అంశాలపై శిక్షణలు తీసుకున్నాను.

**మీరు ఏమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

అవును. చాలా మంది సభ్యులు SHG విధి విధానాలను అర్థం చేసుకోలేక పోతున్నారు. మరియు SHG సభ్యులకు మరియు లీడర్లకు మధ్య లోపాలు ఉన్నాయి. వీటితో పాటు నేను ఎలాంటి ఫీజు మరియు రవాణా ఖర్చులు పొందలేకపోతున్నాను.

**మీరు ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధి పొందారా?**

నేను ప్రభుత్వం నుండి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులను పొందాను.

**మీ భవిష్యత్ లక్ష్యం ఏమిటి?**

నేను మా VO మరియు SHGలను అభివృద్ధి చేయాలనుకుంటున్నాను. ✸

## కమ్యూనిటీ వర్కర్ సంభాషణ

### ఔత్సాహిక వ్యాపారవేత్తను కావాలి...

**మీ గురించి చెప్పండి?**



నా పేరు ఏనుగు కరుణాకర్ రెడ్డి, వయస్సు 27 సం॥రాలు. నా స్వస్థలం నర్సాపూర్ గ్రామం, ములుగు మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నేను MBA (ఫైనాన్స్)ను మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీలో 2012 సం॥రంలో పూర్తిచేశాను.

నాకు 6 నెలల క్రితం పెళ్ళి అయ్యింది. నా కుటుంబంలో నేను, నా భార్య మరియు నా తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాను. మాకు 10 ఎకరాల భూమి ఉంది. మా నాన్న వ్యవసాయం చేస్తుంటాడు. నా తల్లి మా నాన్నకు సహాయంగా ఉంటుంది. నా భార్య గృహిణి. వ్యవసాయంతో పాటు మాకు రెండు కోళ్ళ ఫారంలు కూడా ఉన్నాయి.

**ప్రస్తుతం మీరు ఏమి పనిచేస్తున్నారు?**

నేను 2015 నుండి మెదక్ జిల్లాలోని ములుగు మండలంలో 'ప్రథమ్ సంస్థ' నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ ఆన్‌లైన్ ప్రోగ్రాంలో సెంటర్ ఫెసిలిటేటర్ (CF)గా పనిచేస్తున్నాను.

నా విధులు: ముఖ్యంగా నేను బండ తిమ్మాపూర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో CFగా పనిచేస్తున్నాను. నేను ఆన్‌లైన్ తరగతులను 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్నాను. ఈ పాఠశాలలో 348 విద్యార్థులున్నారు. ఈ పాఠశాలకు 22 ల్యాప్‌టాప్‌లను ప్రాజెక్టులో భాగంగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు గణితం మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులను బోధిస్తాను.

**మీరు ఈ ప్రోగ్రాంలో ఎలా ఎంపికయ్యారు?**

నేను వార్తాపత్రికలో ప్రకటన చూసి దరఖాస్తు చేసుకున్నాను. ఆ తరువాత వ్రాత పరీక్ష మరియు మౌఖిక ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఎంపిక చేయబడ్డాను.

**మీరేమైన శిక్షణలు తీసుకున్నారా?**

మా సంస్థలో నిరంతరాయంగా శిక్షణలు ఇస్తుంటారు. ఇప్పటి వరకు నేను పలు కార్యక్రమాల మీద, సాంకేతిక పరిజ్ఞానం మీద, వివిధ పద్ధతుల మీద, తరగతుల నిర్వాహణ మీద, నివేదిక మీద మొ.వి. శిక్షణలు తీసుకున్నాను.

**మీరు క్షేత్రస్థాయిలో ఏమైన సమస్యలను ఎదుర్కొంటున్నారా?**

అవును. నా ప్రోగ్రాం షెడ్యూల్ మరియు ఉపాధ్యాయుల షెడ్యూల్ ఒక్కొక్క సారి కలుస్తుంటాయి. మరియు స్పోర్ట్స్ తరగతులు, సెలవుల వలన మా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాల్సినవి పనులు పూర్తి కావడం లేదు. దీనివలన సమస్యలు తలెత్తుతున్నాయి.

**భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను ఔత్సాహిక వ్యాపారవేత్తను కావాలనుకుంటున్నాను. ✸

# ఆదర్శ అభివృద్ధి కార్యకర్తగా ఉండాలి....

**మీ గురించి చెప్పండి?**

నా పేరు బోయ రాజేష్, వయస్సు 39 సం॥రాలు. నేను M.Com మరియు MSWలు చదివాను. నా స్వస్థలం కర్నూల్ పట్టణం, ఆంధ్రప్రదేశ్. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లో కుటుంబంతో నివసిస్తున్నాను.



**మీరు ఎక్కడ పనిచేస్తున్నారు?**

నేను 2012 నుండి కరీంనగర్ జిల్లాలో రుక్మిణి గోవిందరావు ఛారిటబుల్ ట్రస్టులో రూరల్ డెవలప్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టుకు మేనేజర్‌గా పనిచేస్తున్నాను. ఈ కార్యక్రమం 2012 నుండి కరీంనగర్ జిల్లాలోని 8 మండలాలైన చందుర్తి, కోనారావుపేట, వేములవాడ, ఎల్లారెడ్డిపేట్, సిరిసిల్ల, ముస్తాబాద్, మనకొండూర్ మరియు తిమ్మాపూర్‌లో అమలవుతుంది.

నా పనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభ గలిగిన విద్యార్థులకు పరీక్ష నిర్వహించి, వారి 10వ తరగతి మార్కులు మరియు వారి పేదరికం వంటి అంశాల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం. ఎంపికైన విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి సహాయం చేయడం వంటివి చేస్తుంటాను.

నేను నాతో పనిచేసే సిబ్బందితో ప్రతినెల సమీక్ష సమావేశాన్ని విద్యార్థుల ప్రోగ్రెస్ మీద నిర్వహిస్తాను. వాలంటీర్లను ఎంపిక చేసి టీచర్లు తక్కువ ఉన్న పాఠశాలలో విద్యార్థులకు చదువు చెప్పించడం చేస్తుంటాను. అంతేగాకుండా హైస్కూల్ విద్యార్థులకు గణితం, సైన్స్ మరియు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్స్‌ను ఇస్తాము. నేను ఆ మెటీరియల్ విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగపడుతుందో గమనిస్తుంటాను.

నేను వేములవాడ మండలంలో వృద్ధుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేయడం, పర్యవేక్షించడం మరియు వారికి సహాయం చేయడం వంటివి చేస్తుంటాను. నా పనిలో భాగంగా ఇద్దరి కో-ఆర్డినేటర్లను మరియు 25 వాలంటీర్లను పర్యవేక్షిస్తుంటాను. ప్రతి గ్రామంలో ఆ గ్రామ పేదరిక పరిస్థితి గురించి ఇంటింటి సర్వే చేస్తాము. కన్వర్జెన్స్‌లో భాగంగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి పనిచేస్తుంటాను. నాకు వృద్ధులతో పనిచేయడం చాలా ఇష్టం.

**మీరు గతంలో ఎక్కడ పనిచేశారు?**

నేను 2000 నుండి 2002 వరకు తిరువలూర్ తట్టి కృష్ణమాచారి హెల్త్‌కేర్ లి॥లో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశాను. ఆ తరువాత 2002 నుండి 2005 వరకు కర్నూల్‌లో కోకా కోలా C&Fలో వేర్‌హౌజ్ మేనేజర్‌గా పనిచేశాను. తరువాత 2005లో నేను సొసైటీ ఫర్ ఇంటీగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశాను. సంస్థ ఉద్దేశ్యం: కర్నూల్ ప్రాంతంలో రాయలసీమ పేపర్ మిల్లు మరియు ఇండస్ట్రీల నుండి విడుదలయ్యే కలుషిత నీరు వల్ల పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కొరకు ఈ సంస్థ పనిచేసింది. ఆ తరువాత 2007లో హైదరాబాద్‌లో 'అక్షర గురుకులం' నిర్వహించిన 6 నెలల 'ప్రోగ్రాం ఇన్ లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్' కోర్సులో చేరాను. ఆ తరువాత వారి గ్రూప్ సభ్యులలో ఒకరిగా చేరి కొన్నిరోజులుగా కన్సల్టెంట్‌గా పనిచేశాను. దాని తరువాత టీం మెంబర్‌గా ప్రాజెక్టు నెట్‌వర్క్ డైనమిక్ లేబర్ మార్ట్ అసోసియేషన్‌లో పనిచేశాను. ఆ తరువాత దక్షిణ కర్ణాటకలో CCF కన్సల్టెంట్‌గా పనిచేశాను. దాని తరువాత 2007-2012 వరకు హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు క్రింద గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (GHMC) 'ఆసరా-1253 వృద్ధుల హెల్ప్‌లైన్' కొరకు పనిచేశాను.

**మీరు సాధించిన విజయాల గురించి చెప్పండి?**

నేను ఆసరా-1253లో పనిచేస్తున్నప్పుడు GHMC పరిధిలో 2500 మంది వాలంటీర్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాను. నేను దాదాపు 250 సీనియర్ సిటిజన్ల అసోసియేషన్లను ఏర్పాటు చేశాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 100 డే కేర్ సెంటర్లను కూడా ఏర్పాటు చేశాను. వీటితో పాటు వృద్ధులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. మరియు వాలంటీర్లకు వృద్ధులకు సహాయంపై శిక్షణలు ఇచ్చాను. నేను GHMC పరిధిలో స్వచ్ఛంద సంస్థలు మరియు సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ల ద్వారా 132 పేదవాడలను దత్తత తీసుకొని వృద్ధులకు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేశాము. GHMC పరిధిలో వృద్ధుల రిఫరెల్ సర్వీస్ కొరకు డేటా బ్యాంక్‌ను తయారుచేశాను. మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధులకు సంబంధించి పనిచేస్తున్న సంస్థలు/నెట్‌వర్క్లైన APSCON/ FAPSCO/ THODU, NEEDA మరియు వృద్ధాశ్రమాలకు సహాయం చేశాను.

**మీ అనుభవాల గురించి చెప్పండి?**

నేను GHMC పరిధిలో ఆసరా వృద్ధుల హెల్ప్‌లైన్ ప్రాజెక్టు అమలు చేస్తున్నప్పుడు చాలా సమస్యలు మరియు కష్టాలు ఎదురయ్యాయి. ఇలాంటి ప్రాజెక్టు దేశంలో మొట్టమొదటిది కావడం. మొదట్లో భాగస్వాములందరూ వాలంటీర్లు పనిచేయడానికి ముందుకు రావడం మరియు ఉత్సాహంగా పాల్గొనడం వలన ప్రాజెక్టు చాలా విజయవంతం అయింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వృద్ధులకు సంబంధించి విషయాలపై జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించుకోవడం జరిగింది. భారతదేశంలో వృద్ధులకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకున్నాను.

**మీ పనిలో భాగంగా ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చెప్పండి?**

నేను ప్రస్తుతం పనిచేస్తున్న ఎడ్యుకేషన్ ప్రాజెక్టులో భాగంగా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల టీచర్లతో మరియు కమ్యూనిటీ పనిచేయడం చాలా కష్టంతో కూడుకున్న పని.

**మీరు పాల్గొన్న శిక్షణల గురించి చెప్పండి?**

నేన 2001లో యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ శిక్షణను భారత్ ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ క్రింద తీసుకున్నాను. అదేవిధంగా హెల్పేజ్ ఇండియా నిర్వహించిన డెమెన్షియా మరియు కేర్ గివర్స్ అనే అంశం మీద శిక్షణను తీసుకున్నాను.

**మీరు పొందిన అవార్డులను గురించి తెలపండి?**

నేను 2008లో లయన్స్ క్లబ్ నుండి 'నైట్ ఆఫ్ ది బ్లైండ్' అవార్డును తీసుకున్నాను. అంతకన్న ముఖ్యమైన అవార్డు నేను ఆసరా ప్రాజెక్టులో పనిచేస్తున్నప్పటి నుండి ప్రజలు నన్ను ఆసరా రాజేష్‌గా పిలుస్తున్నారు.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఏమిటి?**

భవిష్యత్‌లో నేను అభివృద్ధి రంగంలో అభివృద్ధి కార్యకర్తలకు ఆదర్శంగా ఉండాలనుకుంటున్నాను. అదేవిధంగా సామాన్య ప్రజల అభివృద్ధి కొరకు పనిచేయాలనుకుంటున్నాను. ✸

ఫోకస్

# పాఠశాల తర్వాత కెరీర్

సరైన జీవనోపాధిని ఎంచుకోవడంలో పదవ తరగతి  ముగిసిన విద్యార్థులు చాలా గందరగోళంలో పడడం మనం గమనిస్తుంటాం. పదవ తరగతి ముగిసిన విద్యార్థులు విజయవంతమైన జీవనోపాధి కోసం తగిన కోర్సును ఎంపిక చేసుకోవడం ఆషామాషీ వ్యవహార కానప్పటికీ తగిన జాగ్రత్తలతో కూడిన ప్రణాళికలు రూపొందించుకుని, వాటిని అనుసరించడం చాలా ముఖ్యం. విజయవంతమైన జీవనోపాధి ఎంపిక కొరకు ప్రణాళిక రూపొందించుకోవడం, అందుబాటులో ఉన్న జీవనోపాధి అవకాశాల గురించి తెలుసుకోవడం, తమ గురించి తమకు బాగా తెలిసి ఉండడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవడం ముఖ్యం. విజయవంతమైన జీవనోపాధిని ఎంపిక చేసుకోవడానికి విద్యార్థులు విద్యా సదస్సులకు, కెరీర్ గైడెన్స్ సెమినార్‌లకు హాజరు కావడం వల్ల వారికి అనేక సంస్థలు, కోర్సులతో పరిచయం ఏర్పడుతుంది. విద్యార్థులు తమ లక్ష్యాలపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, తమ తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు స్వీకరిస్తూ ఉండాలి. ఈ నేపథ్యంలో 'జీవనోపాధులు' 'పాఠశాల తర్వాత కెరీర్'ను పరిశీలించింది.



విద్యలో రాణింపుకు, జీవన ప్రమాణాలు పెంపొందించుకునేందుకు, పేదరిక నిర్మూలనకు విద్య, మేలైన బోధన చాలా అవసరం. విద్య నాణ్యత పెంచేందుకు ఉపాధ్యాయులలో విద్యార్థులలో ప్రేరణ కలిగించే సామర్థ్యం ఉండాలి. విద్యాంశాలు ఆసక్తికరంగా ఉండేలా ఉపాధ్యాయులు బోధించాలి. ఎప్పటికప్పుడు విద్యాంశాలలో వస్తున్న మార్పులను తెలుసుకుంటూ వాటి గురించి విద్యార్థులకు బోధిస్తూ ఉండాలి. నేడు మన విద్యావ్యవస్థ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. నాణ్యతలేమి, మౌలిక సదుపాయాల లోటు, వనరుల లేమి, పాలనాపరమైన సమస్యలు విద్యావ్యవస్థను పట్టి పీడిస్తున్నాయి. నేడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య మన యువతకు ఉపాధి అవకాశాలు. ఈ ఉపాధి అవకాశాలు మనం అందిస్తున్న విద్య నాణ్యత మీద ఆధారపడి ఉంటాయి. ఈ కోర్సులు నేటి కాలానికి ఏ మాత్రం సరిపోతాయి, అవి ప్రస్తుత ఆర్థిక వ్యవస్థకు, దేశానికి ఉపయోగపడతాయా అన్నది పెద్ద సవాలు. ఈ నేపథ్యంలో అనేక మంది విద్యార్థులు తమలో ఉన్న సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వెలికి తీయలేకపోతున్నారు. హైస్కూల్ తర్వాత అందుబాటులో ఉన్న జీవనోపాధి ప్రత్యామ్నాయాల గురించి సరైన సమాచారం, అవగాహన లేకపోవడం వల్ల వారు గందరగోళంలో పడిపోతున్నారు. ఈ నేపథ్యంలో మనం విద్యార్థులు ఎందుకు/ఎక్కడ విఫలమవుతున్నారు, ఈ విఫలమైన విద్యార్థులకు అందుబాటులో ఉన్న విస్తృతమైన జీవనోపాధి ప్రత్యామ్నాయాలేమిటి, వారిలో అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలను ఎలా వెలికి తీయాలి, తమ తమ రంగాల్లో ఎలా రాణించాలి, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఏ విధంగా తోడ్పడాలన్న దానిని మనం తెలుసుకోవాలి. విద్యార్థులలో అవగాహన లోపించడం, పరీక్షల సమయంలో చదువుపై తగిన శ్రద్ధ పెట్టకపోవడం, చదువుపై విద్యార్థుల దృక్పథంలోనే లోపాలుండడం తదితర కారణాల వల్ల విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ కావచ్చు లేదా తక్కువ మార్కులు పొందవచ్చు.

ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడం, పరీక్షలకు ఏవిధంగా సిద్ధం కావాలి, పరీక్ష రాయడంలో వ్యూహాలు, అవసరమైన నోట్స్‌ను తయారు చేసుకోవడం, నేర్చుకునే విధానం, ఏకాగ్రత, విద్యేతర కార్యకలాపాలు మొదలైన వాటిని బట్టి ఒక విద్యార్థి చదువులో ఏ మేరకు రాణిస్తాడన్నది ఆధారపడి ఉంటుంది.

విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలైతే ఏమవుతుంది? ఇది కొన్నిసార్లు దుష్పరిణామాలకు దారి తీస్తుంది. విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి, చదువుపై శ్రద్ధ పెట్టరు, దీని వల్ల వారి శారీరక/మానసిక ఆరోగ్యం కుంటుపడి కౌమారదశలోని యువత పొగ త్రాగడం, మద్యం సేవించడం, డ్రగ్స్‌కు అలవాటుపడ్డం లాంటి చెడు అలవాట్లకు బానిస కావచ్చు. ఇదే కాదు, గ్రేడ్‌లలో ఫెయిలైన విద్యార్థులను తిరిగి అదే తరగతిలో కూర్చోబెట్టడం వల్ల వారు తరగతిలోని ఇతర పిల్లలకన్నా పెద్దగా కనిపిస్తుండడంతో వారి ఆత్మవిశ్వాసం దెబ్బ తింటుంది. అంతేకాకుండా ఇలాంటి పిల్లలు పొగత్రాగడంలాంటి అలవాట్లకు సులభంగా లోనవుతారని పరిశోధనలు చెబుతున్నాయి. వీటన్నిటి నేపథ్యంలో మనం 'విద్యార్థులు ఎందుకు తక్కువ మార్కులు తెచ్చుకుంటారు లేదా ఫెయిలవుతారు?' అన్నదానిని గురించి ఆలోచించాలి.

1909 లో అభివృద్ధి చెందుతున్న దేశాలలో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల శాతం పెరుగుతూ పోయింది. అంతకు ముందు చాలా తక్కువ






శాతం మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లేవారు. 21వ శతాబ్దం ప్రారంభం నుంచే ప్రపంచంలోని చాలా దేశాలలో మెజారిటీ పిల్లలు పాఠశాలలకు హాజరవుతున్నారు. మనందరికీ తెలిసినట్లుగా సార్వత్రిక విద్య అన్నది మన మిలీనియం అభివృద్ధి లక్ష్యాలలో ఒకటి. ఈ దిశగా గత దశాబ్దంలో చెప్పుకోదగ్గ ప్రగతే సాధించినప్పటికీ, ఇంకా అనేక అవాంతరాలున్నాయి. విద్యాపరంగా జవాబుదారీతనం మరియు లక్ష్యసాధన విషయంలో ఇంకా అడ్డంకులున్నాయి. జవాబుదారీతనం విషయానికి వస్తే మనం ఇప్పుడు గ్రేడ్‌లపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాం. ఇక్కడ ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి మోసాలకు పాల్పడుతున్నారు. ఇక లక్ష్యాల విషయానికి వస్తే, పాఠశాలను ఎలా నిర్వహించాలన్న ఆలోచనల్లో అనేక అంతరాలున్నాయి. విద్యావ్యవస్థలో ప్రధానంగా విద్యార్థులకు ఎలా నేర్పాలన్న దానిపై కాకుండా, 'అదుపు, నియంత్రణ' అన్న విధానాలను అవలంబిస్తున్నాం.

సమాజంలోని చాలా మంది సామాజిక సమస్యలను పట్టించుకోరు. విద్యావ్యవస్థ మరీ తన పరిధిని దాటినప్పుడు లేదా వైఫల్యం చెందినప్పుడు మాత్రమే దానిపై దాడులు చేస్తారు. పాఠశాలలు పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో విఫలమౌతున్నాయి. మన వ్యవస్థ ఏదైతే అవసరమో దానిని బోధించడం మీదే దృష్టి సారిస్తోంది కానీ, పిల్లలు సాధించిన దానిని మనం పరిగణలోకి తీసుకోవడం లేదు.

మన దేశంలో విద్య చరిత్రను పరిశీలించినట్లయితే, గతంలో హిందూ, బౌద్ధ కేంద్రాలు, తక్షశిల, నలంద మొదలైన కేంద్రాలలో కేవలం భారతీయ మతాలు, భారతీయ గణితశాస్త్రం, భారతీయ తర్కంలాంటి సాంప్రదాయ విద్యలను మాత్రమే నేర్పేవారు. అయితే ముస్లిం మతం విస్తరించే కొద్దీ ముస్లిం విద్య ఇస్లామిక్ సామ్రాజ్య వ్యవస్థకు అనుగుణంగా మారుతూ, దానిలో అంతర్భాగమైంది. భారతదేశానికి యూరోపియన్ల రాకతో పాశ్చాత్య విద్య వలస భారతదేశంలో ప్రవేశించింది.

ఆ తర్వాత 20వ శతాబ్దం మొదటి అర్ధభాగంలో క్రమంగా వచ్చిన మార్పులు భారతదేశంలో ఆధునిక విద్యకు పునాదిగా నిలిచాయి. భారతదేశంలో విద్యాబోధన గురువుల ఆధ్వర్యంలో జరిగినా, ఆ రోజుల్లో విద్య అందరికీ అందుబాటులో ఉండేది. మోక్షం లేదా జ్ఞానం పొందడం విద్య లక్ష్యంగా ఉండేది. అయితే కాలక్రమంలో విద్య మతానికి దగ్గర కావడం ప్రారంభించింది. దేశంలోకి ఇస్లాం ప్రవేశంతో మన సాంప్రదాయ విద్యపై ఇస్లాం ప్రభావం పడడం ప్రారంభించింది. మతపరమైన విజ్ఞానాన్ని బోధించడానికి అనేక విద్యాసంస్థలను స్థాపించారు. ఈ దశలో మన దేశంలో ఇంటి వద్దే విద్యాబోధన పెరగడం, ఒక వృత్తి నుంచి మరో వృత్తికి మారడం ఎక్కువగా ఉండింది. క్రమంగా తమ హయాంలో బ్రిటిష్ పాలకులు విద్యలో ఆంగ్లానికి ప్రాధాన్యతనివ్వడం ప్రారంభించారు. దీని వల్ల ఆధునికత వేగవంతమై, పాలనాపరమైన ఖర్చులు తగ్గుతాయనేది వారి ఆలోచన.

భారత సమాజంలోని వైవిధ్యమైన అంశాలను ఏకం చేసేందుకు వలసపాలకుల విద్య దోహదపడింది. ఈ విధంగా విశ్వవిద్యాలయాల స్థాపనకు పునాది పడింది. పాశ్చాత్య విద్యాంశాలతో కూడిన, ఆంగ్లంలో బోధించే విద్యావ్యవస్థ నెలకొల్పబడింది. డబ్బున్న ఔత్సాహిక మధ్యతరగతి భారతీయులు అనేక మంది న్యాయవిద్యను అభ్యసించేందుకు ఇంగ్లండ్‌కు వెళ్లారు. వలసపాలకుల కాలంలోనే భారతదేశంలో ఇంజనీరింగ్ కాలేజీలను స్థాపించడం జరిగింది. క్రమంగా మన దేశంలో సాంకేతిక విద్య అవసరాన్ని గుర్తించి, పలు సాంకేతిక విద్యాసంస్థలు ఉదా: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లాంటి వాటిని నెలకొల్పడం జరిగింది. 19వ శతాబ్దం నాటికి బ్రిటిష్ పాలకులు మన దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు చేపట్టారు. దీంతో శాస్త్రవిజ్ఞానం ముందుకు వచ్చింది.

అయితే మనమిప్పుడు 21వ శతాబ్దంలోకి ప్రవేశించినా మన




విద్యావ్యవస్థలో ఇంకా అనేక అంతరాలున్నాయి. ఆర్థిక రంగం అతి వేగంగా ముందుకు పోతున్నా, ఇది అన్ని రకాలుగా మనం అభివృద్ధి సాధిస్తున్నామన్న దానికి సూచిక కాదు. మన దేశంలో విద్య నాణ్యత తగ్గిపోవడానికి ప్రధాన కారణం మనం ర్యాంకుల వెంట పడడమే. మనదేశంలోని చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి మార్కులు రావాలని వెంపర్లాడుతుంటారు. ఈ క్రమంలో వారు తమ పిల్లలను చదువుతున్నది అర్థం చేసుకోకుండా బట్టీ పట్టే పద్ధతులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు తాము చదవిన విద్య ద్వారా విశ్లేషణాత్మక నైపుణ్యాలను పొందలేకపోతున్నారు. విద్యావ్యవస్థలో కేవలం మార్కులు, ర్యాంకులపై దృష్టి పెట్టడం వల్ల పిల్లల వ్యక్తిత్వ వికాసం మీద మనం దృష్టి పెట్టడం లేదు. అంతకు మునుపే ఉన్న విశ్వాసాలను బలోపేతం చేయడం మినహా విద్యార్థులు ఏదైనా విషయం పట్ల తమ సొంత అభిప్రాయాన్ని కలిగి ఉండే విధానాన్ని మనం ప్రోత్సహించడం లేదు. విషాదకరంగా మన విద్యావ్యవస్థలో జాతీయ భావం గురించి చాలా ఎక్కువగా బోధిస్తున్నాం తప్ప వారిలో ఒక విశ్వదృక్పథాన్ని మాత్రం రేకెత్తించడం లేదు. దీని వల్ల వారు కేవలం తమ దేశానికి మాత్రమే పరిమితమవుతున్నారు. ఉపాధ్యాయులు సమర్థులు కాకపోవడంతో వారి చేతిలో రూపుదిద్దుకుంటున్న విద్యార్థులూ ఆ లక్షణాలనే పుణికి పుచ్చుకుంటున్నారు.

మన తల్లిదండ్రులు ఏ భాషలో బోధించినా విద్యార్థులు తమకు బోధించే విషయాలను నేర్చుకోగలగాలి అన్న విషయాన్ని మర్చిపోతున్నారు. ఇక అన్నిటికన్నా దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ప్రస్తుతం మనకు మార్కెట్‌లో జీవనోపాధిపరంగా ఎలాంటి అవకాశాలున్నాయన్న దానిపై విద్యార్థులకు ఎలాంటి సమాచారమూ అందడం లేదు. ఉన్న అవకాశాల గురించి వివరించే వారూ లేరు. మన విద్యావ్యవస్థలో నవీనత్వం, సృజనాత్మకత కొరవడింది. కేవలం ఒకరి కింద పని చేస్తూ, భారీ వేతనాల పొందడమెలా అన్నదానిని మాత్రమే చెప్పే మన చదువులు, విద్యార్థులను ఎంటర్‌ప్రెన్యూర్లుగా మారేందుకు ప్రోత్సహించవు. కాలం గడుస్తున్నా మన సమాజంలో సామాజిక అంతరాలు పెరుగుతూనే పోతున్నాయి. అయినా మన విద్యావ్యవస్థ ఈ విషయంలో ఏమీ చేయలేక పోతోంది. పేదలు, సామాజికంగా అణచివేతకు గురవుతున్న వారికి విద్య అందుబాటులో లేకుండా పోతోంది. ఈ నైపుణ్య ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో, 480 మిలియన్లకు పైగా పని చేయడానికి సిద్ధంగా ఉన్న మన యువతతో, విద్య ఒక కీలకపాత్రను పోషించే అవకాశముంది. అయితే అదే సమయంలో మనం దేశంలో నిరంతరం నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరతను ఎదుర్కొంటున్నాం.

ఒక దశాబ్దం క్రితం మనం మన దేశ జనాభాను ఒక పెద్ద సమస్యగా భావించేవాళ్లం. అయితే నేడు మనం దీనిని వేరే కోణం నుంచి చూస్తున్నాం. మన దేశంలోని 600 మిలియన్లకు పైగా ప్రజలు 35 ఏళ్లలోపు వారే. ఈ సంఖ్యాపరమైన లాభాంశాన్ని మనం మనకు అనుకూలంగా మార్చుకుని దాని ద్వారా మెరుగైన ఫలితాలు, ఆర్థికాభివృద్ధి, పురోగతి సాధించే అవకాశముంది. దేశవ్యాప్తంగా ఒక వృత్తివిద్యా దృక్పథాన్ని రూపొందించి, అమలు చేసినప్పుడే ఇది సాధ్యం. వివిధ అంతర్జాతీయ పరిశోధనల ప్రకారం 2020 నాటికి పాశ్చాత్య దేశాలలో సుమారు 50 మిలియన్ల నిపుణుల కొరత ఏర్పడబోతోంది. అదే సమయంలో మన దేశంలో వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మనం మన నిపుణులను ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశముంది. మన భవిష్యత్ అవసరాలేమిటి, ప్రస్తుతం మన వద్ద ఉన్న వనరులెన్ని అన్న అంతరాలపై మనకు అవగాహన ఉంది. చాలా మందికి పని ప్రదేశంలో తగిన నైపుణ్యంతో పని పూర్తి చేసే సామర్థ్యాలు ఉండడం లేదు.

జాతీయ సేవా పథకం (NSS) గణాంకాల ప్రకారం, భారతీయ యువతకు వృత్తిపరమైన శిక్షణ కొరత చాలా ఉంది. ఒక వృత్తిలో నైపుణ్యం సాధించడానికి యువతకు చిన్న వయసులోనే శిక్షణ ఇవ్వాల్సిన నేపథ్యంలో విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను కూడా నేర్పించే విద్యావ్యవస్థ మనకు అవసరం. చాలా మంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు విద్యానంతరం ఉన్న ఉపాధి అవకాశాల గురించి సరైన అవగాహన ఉండడం లేదు. ఈ నేపథ్యంలో పదో తరగతి ముగిసిన విద్యార్థులు సరైన జీవనోపాధిని ఎంచుకోవడంలో గందరగోళంలో పడుతున్నారు. పదో తరగతి ముగిసిన వెంటనే విజయవంతమైన కెరీర్‌ను ఎన్నుకోవడం సులభమైన విషయం కానప్పటికీ, సరైన ప్రణాళికలు రూపొందించుకుని, ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని, దానిని అనుసరించడం చేయాలి. విజయవంతమైన జీవనోపాధి ఎంపిక చేసుకోవడం కొరకు తమ గురించి తమకు అవగాహన, సరైన నిర్ణయాలు చేసే సామర్థ్యం, భవిష్యత్ లక్ష్యాలు పెట్టుకోవడం చాలా అవసరం.

విజయవంతమైన జీవనోపాధిని ఎంపిక చేసుకోవడానికి విద్యార్థులు విద్యా సదస్సులకు, కెరీర్ గైడెన్స్ సెమినార్‌లకు హాజరు కావడం వల్ల వారికి అనేక సంస్థలు, కోర్సులతో పరిచయం ఏర్పడుతుంది. విద్యార్థులు తమ




లక్ష్యాలపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, తమ తల్లిదండ్రులు, పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు స్వీకరిస్తూ ఉండాలి. గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లాంటి పై చదువుల కోసం ఒక బలమైన పునాది అవసరం. పదో తరగతి తర్వాత 12వ తరగతి లేదా PUC చదవడం ఒక ఉత్తమ ప్రత్యామ్నాయం. ప్లస్ టూలో ఏ అంశాన్ని తీసుకోవాలనేది విద్యార్థి అభిరుచి, దృక్పథం మీద, మార్కులు, గ్రేడ్ మీద ఆధారపడి ఉంటుందనేది మనందరికీ తెలిసిందే. అయితే ఆయా అంశాలపై విద్యార్థులకు ఎలాంటి ఆసక్తి ఉంది, దానిని అతను/ఆమె ఎందుకు ఎంపిక చేసుకుంటున్నారనేదే అన్నిటికన్నా ముఖ్యం.

పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్న వివిధ ప్రత్యామ్నాయాలు – పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ITIలు), పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు (ITCలు). ఇవి కేంద్ర ప్రభుత్వం కింద ఉన్న కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. సాంకేతిక రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ ITIలు, ITCలు శిక్షణను అందిస్తున్నాయి. ఎలెక్ట్రీషియన్లు, మెషినిస్టులు, ఫిట్టర్లు, ప్లంబర్లు, టర్నర్లు, వెల్డర్లు మొదలైన వృత్తులకు అవసరమైన ప్రాథమిక వృత్తినైపుణ్యాలను అందించే విధంగా ఈ కోర్సులలో విద్యాంశాలను తీర్చి దిద్ది ఉంటారు. ఆయా ట్రేడ్‌లను బట్టి కోర్సు కాల వ్యవధి ఏడాది నుంచి మూడేళ్ల వరకు ఉంటుంది. కోర్సు పూర్తయిన విద్యార్థులు తమ వృత్తి విద్యకు సంబంధించిన ఏదైనా పరిశ్రమలో ప్రాక్టికల్ ట్రైనింగ్ తీసుకోవచ్చు. సంబంధిత ట్రేడ్‌లో జాతీయ వృత్తి విద్యా శిక్షణా మండలి (NCVT) ఒక జాతీయ వృత్తి విద్యా శిక్షణ సర్టిఫికేట్ (NTC)ను అందజేస్తుంది. ఈ సర్టిఫికేట్‌ను పొందేందుకు విద్యార్థులు అఖిల భారత ట్రేడ్ పరీక్ష (AITT)లో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది. ఈ వృత్తి విద్యతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగలు రెండింటిలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. భారతీయ రైల్వే, టెలికమ్యూనికేషన్ రంగాలలో ఉద్యోగాలు పొందడానికి అభ్యర్థులు రాతపూర్వక పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది.

విద్యార్థులకు భారతీయ సైనిక దళంలోనూ చేరే అవకాశముంది. మెట్రిక్యులేషన్ అనంతరం ఇండియన్ ఆర్మీ సోల్జర్ క్లర్కుల పరీక్ష, ఇండియన్ ఆర్మీ సోల్జర్ జనరల్ డ్యూటీ (N.E.R), ఇండియన్ ఆర్మీ సోల్జర్ టెక్నికల్ (M.E.R) పరీక్ష, ఇండియన్ ఆర్మీ సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ (M.E.R) పరీక్షలు రాయడం ద్వారా అభ్యర్థులు భారత సైన్యంలోని టెక్నికల్ కేడర్‌లో సైనికులుగా చేరే అవకాశముంది. అదే విధంగా నావికా దళంలోనూ అనేక అవకాశాలున్నాయి. రాతపరీక్షల ద్వారా డాక్‌యార్డ్ అప్రెంటీస్, సెయిలర్లు, ఆర్టిఫైజర్ అప్రెంటీస్ మొద. అనేక అవకాశాలు నావికాదళంలో ఉన్నాయి. శారీరక ధృఢత్వం, రాతపరీక్షల ఆధారంగా సెంట్రల్ రిజర్వ్ పోలీసు బలగాలు (CRPF)లో కానిస్టేబుల్‌గా చేరవచ్చు. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ మరో ప్రత్యామ్నాయం. మెట్రిక్యులేషన్ పాసైన అభ్యర్థులకు స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ క్లర్క్ గ్రేడ్ పరీక్షను నిర్వహిస్తోంది.

బోధనా రంగంలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ప్రాథమిక విద్యా విభాగం నర్సరీ, ప్రాథమిక ఉపాధ్యాయుల కొరకు నిర్వహించే డిప్లమో కోర్సులలో శిక్షణ పొందవచ్చు. విద్యార్థులు వివిధ పాలిటెక్నిక్‌లలో మూడేళ్ల డిప్లమో కోర్సులలో చేరవచ్చు. ఐటీ రంగంలోను, వెబ్ డిజైనింగ్, యానిమేషన్, ఫ్యాషన్ డిజైనింగ్ మొదలైన రంగాల్లోనూ అనేక స్వల్పకాలిక కోర్సులున్నాయి. ఇవే కాకుండా ఇంకా అనేక ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలున్నాయి. మరీ ప్రత్యేకించి ఆయా నైపుణ్యాలను అనుసరించి స్కూల్ డ్రాపౌట్లకు కూడా అనేక స్వయం ఉపాధి అవకాశాలున్నాయి. పదో తరగతి తర్వాత ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు: బ్యూటీ కేర్, ఆభరణాల డిజైనింగ్, వీడియో ఎడిటింగ్, కాల్ సెంటర్లు, మోడలింగ్, వీడియో జాకీ, వాయుసేనలో ఎయిర్‌మ్యాన్, రేడియో జాకీ మొద. పదో తరగతి అనంతరం ఏ దానిని ఎంపిక చేసుకోవాలన్నది విద్యార్థులకు చాలా కీలకం. సరైన దారిని, సరైన విద్యాసంస్థను ఎంపిక చేసుకోవడం మీదే వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. విద్యాపరంగా మరింత ఉన్నత చదువులు చదవాలనుకునే వారికి అసంఖ్యాకమైన అవకాశాలున్నాయి.




కామర్స్‌లో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆయా కోర్సులలో చేరడానికి అనేక పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవి – C.S. ఫౌండేషన్ కోర్సు, ICWA ఫౌండేషన్ కోర్సు, బిజినెస్ స్టడీస్ సైన్స్ స్ట్రీమ్ మొద. 12వ తరగతి పూర్తయిన విద్యార్థులకు ఇవి చాలా లాభదాయక కోర్సులు. చదువులో పెద్దగా రాణించని విద్యార్థులకు కూడా అనేక ఉపాధి అవకాశాలున్నాయి. ముందుగా పెద్దల సాయంతో చిన్నగా తమ సొంత వ్యాపారంతో ప్రారంభించవచ్చు, ఉదా: నిత్యావసర వస్తువుల దుకాణం, రెస్టారెంట్, పాన్, సిగరెట్లతో కూడిన టీ/కాఫీ స్టాల్, బేకరీ లేదా మసాలా దినుసుల దుకాణం మొద. సేల్స్ రెప్రజెంటేటివ్‌లకు కూడా పెద్దగా విద్యార్హతలు అవసరం లేదు. వారు ఇంటింటికీ వెళ్లి సరుకులను విక్రయించవచ్చు. రిలయెన్స్, ఎయిర్‌టెల్, మెక్‌డొనాల్డ్‌లాంటి పెద్ద సంస్థలకు సేల్స్ రెప్రజెంటేటివ్‌లు చాలా అవసరం. వాటిల్లో ఎల్లప్పుడూ ఇలాంటి ఉద్యోగాలు సిద్ధంగా ఉంటాయి. ఇతర ఉపాధి అవకాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ మరో ముఖ్యమైన ఉద్యోగం. కాలేజీ డ్రాపౌట్లకు ఇది బాగా సరిపోతుంది. దీనికి చాలా డిమాండ్ ఉంటుంది. డాటా ఎంట్రీ ఆపరేటర్‌ల నియామకం ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది.

అనేక చిన్న, మధ్యస్థాయి కంపెనీలకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు అవసరం. డాటా ఎంట్రీ ఆపరేటర్లకు మంచి టైపింగ్ స్పీడ్ అంటే నిమిషానికి 40–50 పదాలు టైప్ చేయగలిగితే చాలు. డ్రాపౌట్లకు మరో ప్రత్యామ్నాయం కాల్‌సెంటర్లలో పని చేయడం. కాల్‌సెంటర్లలో పని చేయడానికి స్థానిక సమాచార పరిజ్ఞానం ఉంటే చాలు. నేడు ఔట్ సోర్సింగ్ కారణంగా అనేక కాల్‌సెంటర్లలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నెట్‌వర్క్ మార్కెటింగ్ అనేది ఒక తరహా మార్కెటింగ్. అయితే ఇందుకోసం మీరు ఒక బృందాన్ని తయారు చేసుకుని, గొడుగు తరహా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకోవాలి. దీనిలో సభ్యులు పెరిగే కొద్దీ ఆదాయం పెరుగుతుంది. 10ప్లస్2లో ఫెయిలైన అభ్యర్థులూ, డ్రాపౌట్లకు మెయిల్ పోస్టింగ్ ఉద్యోగాలు లభిస్తాయి. ఇది కేవలం వారికి మాత్రమే కాదు, ఇంటిలో ఉంటూ చేసుకునే పని కావడం వల్ల గృహిణులు కూడా దీనిని చేపట్టవచ్చు. ఇంటిలోనే నిర్వహించుకొనే వీలున్న దీనిలో ఎన్వలప్ కవర్లు, పోస్టింగ్ ఖర్చులులాంటి కనీస స్టేషనరీ పెట్టుబడి అవసరం. రక్షణ రంగంలోనే భారతీయ సైన్యం, BSFలలో జవానుగా చేరే అవకాశం ఉంది. బ్లాగింగ్‌ను కూడా కెరీర్‌గా మలచుకోవచ్చు. దీనికికు ఎలాంటి విద్యార్హతలూ అవసరం లేదు. ఇందుకోసం రాతపూర్వక నైపుణ్యాలు, రాయడంపై ఆసక్తి, పట్టుదల ఉంటే చాలు.

స్కూల్ డ్రాపౌట్ల సమస్య పరిష్కారం కోసం నైపుణ్యాలతో కూడిన విద్యాబోధన అవసరమని మనం గుర్తించాలి. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటే దీనికి ప్రోత్సాహం లభిస్తుంది. ఇందుకోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులే కాకుండా, మన విద్యాబోధన పరికరాలను కూడా మెరుగుపరచుకోవాల్సి ఉంది. మన విద్యావ్యవస్థలో విద్యాంశాల నాణ్యత చాలా నాసిరకంగా ఉందని మనందరికీ తెలుసు. ఇది నేటి మార్కెట్‌కు ఇది ఏ మాత్రం అనుగుణంగా లేదు. దీని వల్ల తమ వద్ద పనికి కుదుర్చుకున్న సంస్థలు బలవంతంగా వారిని కొనసాగించాల్సి వస్తోంది.

మన విద్యావ్యవస్థ విజ్ఞానం, నైపుణ్యాలు రెండింటిపై సమానంగా దృష్టి సారించాలి. 'నాకు ఏం తెలుసంటే?' అని చెప్పడం బదులు, 'నేనే ఏం చేయగలను?' అన్న దశకు చేరుకోవాలి. విజ్ఞానాన్ని కంఠతా పట్టే బదులు దానిని ప్రదర్శించే స్థాయికి మనం ఎదగాలి. మన విద్యావ్యవస్థ పాఠశాలలోని విద్యాంశాలను జీవనోపాధి ఆధారిత శిక్షణా రూపంలో అందించడం ప్రారంభించాలి. పాఠశాలలు ఆరోగ్య సంరక్షణ, దృశ్యమాధ్యమాలులాంటి ఇతర జీవనోపాధులపై దృష్టి సారించాలి. దీని వల్ల విద్యార్థులు చిన్న వయసు నుంచే తమ జీవనోపాధికి సంబంధం కలిగిన వివిధ ఇంటర్న్‌షిప్ కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశముంది. మన విద్యావ్యవస్థలో విస్తృతమైన మార్పుల అవసరం ఉంది. బోధనా పద్ధతుల్లో మనం నూతన విధానాలను తీసుకురావాలి. చదువుతున్న విషయం అర్థం చేసుకోకుండా బట్టీ పట్టే విధానాన్ని ప్రోత్సహించరాదు. కేవలం చదివిన దానిని గుర్తుంచుకునేలా కాకుండా విద్యార్థులు ప్రాక్టికల్‌గా, చదివిన దానిని ఆచరించే ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించాలి. మన పిల్లలు నేర్చుకోవడంలోనే లోపం ఉంటోంది. విద్యార్థులు అర్థం చేసుకునేలా కాకుండా విద్యాంశాలను గుర్తుంచుకునేందుకు అలవాటుపడ్డం వల్ల వారు క్లిష్టమైన పరిస్థితుల్లో తాము నేర్చుకున్న వాటిని ఆయా పరిస్థితులకు అన్వయించ లేకపోతున్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాల్సి ఉంది.

మనం జ్ఞాపకశక్తి ఆధారిత వ్యవస్థ నుంచి దూరంగా జరిగి, విద్యార్థులు సంక్లిష్ట ఆలోచనలు, విశ్లేషణాశక్తి, భావవ్యక్తీకరణ, మంచి ఆలోచనా విధానం, సహేతుకంగా సమీక్షించడం మొదలైన వాటిని విద్యార్థులకు అలవాటు చేయాలి. మన దేశ మానవ వనరులే మన పెట్టుబడి. విద్యావ్యవస్థ ప్రక్షాళన ద్వారా మనం ఈ ముఖ్యమైన మేధోశక్తి నైపుణ్య పెట్టుబడిని మనకు అనుకూలంగా మార్చుకోవాలి. భవిష్యత్తులో సురక్షితమైన జీవనోపాధుల కోసం, పేదరికం నుంచి బయట పడడం కోసం మనకు నైపుణ్య ఆధారిత విద్యావ్యవస్థ అవసరముంది. నేటి మన విద్యావ్యవస్థ మన ఆర్థిక వ్యవస్థకు, దేశానికి ప్రయోజనకారిగా ఉండాలి. *

# గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2016

ఏ దేశంలోనైనా గనులు, ఖనిజాలు ఆ దేశ జాతీయ సంపదగా ఉంటాయి. వాటి వల్ల వచ్చే లాభాలు, అవకాశాలను దేశ ప్రజలందరికీ చెందేలా చేసేందుకు, వాటి చట్టబద్ధమైన కార్యకలాపాల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఒక చట్టం ద్వారా దానికి చట్టబద్ధత కల్పించేందుకు నిర్ణయించింది.

గతంలో గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957 ద్వారా గనులు మరియు ఖనిజాలను కేంద్ర నియంత్రణలోకి తీసుకురావడం జరిగింది. దేశం మొత్తానికి వర్తించే ఈ చట్టం డిసెంబర్ 28, 1957 నుంచి అమలులోకి వచ్చింది. భారతదేశంలో మైనింగ్ రంగాన్ని నియంత్రించడానికి ఈ చట్టాన్ని చేయడం జరిగింది. దేశంలో మైనింగ్ నియంత్రణకు ఇది ప్రాథమిక నిర్మాణరూపంలా ఉపయోగపడింది. ఈ చట్టం ద్వారా ప్రజా ప్రయోజనార్థం మైనింగ్ నియంత్రణ, ఖనిజాభివృద్ధి కార్యకలాపాలను కేంద్రమే చేపట్టాలని ప్రతిపాదించారు.

ఈ చట్టంలో గనులు, ఖనిజాలకు చెందిన సాంకేతిక పరిభాషకు అర్థాలను ఇవ్వడం జరిగింది. 'ఖనిజాలు అనగా ఖనిజ నూనెలు తప్ప మిగతా అన్ని ఖనిజాలు. సహజవాయువు, పెట్రోలియం కూడా వాటిలో ఉంటాయి. మైనింగ్ లీజ్ అనగా మైనింగ్ కార్యకలాపాల కొరకు మంజూరు చేయబడిన లీజు. అలాంటి కార్యకలాపాల కోసం మంజూరు చేసిన సబ్ లీజు కూడా దీని కిందకే వస్తుంది. మైనింగ్ కార్యకలాపాలు: ఏదైనా ఖనిజాలు, చిన్న ఖనిజాలను తవ్వితీయడానికి చేపట్టేవేవైనా మైనింగ్ కార్యకలాపాలు.'

అటవీ ప్రాంతాలలో మైనింగ్ కార్యకలాపాలను చేపట్టడానికి పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ముందస్తు అనుమతులు అవసరం. వేలం పాట ద్వారా మైనింగ్ లైసెన్స్‌లను మంజూరు చేసే పారదర్శకత లేని విధానం కారణంగా ఈ చట్టంపై అనేక విమర్శలున్నాయి. అందువల్ల గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2015 అవసరం ఏర్పడింది. ఈ బిల్లు ముసాయిదాను ప్రజాభిప్రాయం కొరకు 2014, నవంబర్‌లో విడుదల చేయడం జరిగింది. 2015, జనవరి 12న గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ ఆర్డినెన్స్, 2015ను రాష్ట్రపతి ఆమోదించారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం జారీ చేసిన 7వ ఆర్డినెన్సు. ఈ కొత్త బిల్లు 2015, ఫిబ్రవరి 23న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ సవరణ యొక్క ముఖ్య ఉద్దేశం మైనింగ్‌లో పారదర్శకతను తీసుకురావడం. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు 2014, మే 16న ఒడిషా రాష్ట్రంలో 26 గనుల లైసెన్సులను రద్దు చేసింది. ఆ రాష్ట్ర ప్రభుత్వం గనుల లైసెన్సులను పునరుద్ధరించకున్నా అక్కడ అక్రమ మైనింగ్ కొనసాగుతూ ఉండింది.

ఈ బిల్లులోని సవరణల ద్వారా మైనింగ్ లైసెన్సుల కేటాయింపుల కొరకు వేలంలో పారదర్శకతను ప్రవేశపెట్టారు. అంతే కాకుండా ఆ మైనింగ్ ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని ఆ ప్రాంతాభివృద్ధి కోసం వెచ్చిస్తారు. దీనిని జిల్లా ఖనిజ నిధి (DMF) అని పిలుస్తారు. ఈ సవరణ ద్వారా మైనింగ్ రేట్లను నిర్ణయించాలని ప్రతిపాదించారు. ఇది రాయల్టీకి అదనం.

బొగ్గు కాకుండా ఇతర ఖనిజాలను అన్వేషించేందుకు, వాటిని ప్రోత్సహించేందుకు ఒక జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్(NMET)ను నెలకొల్పాలని, దానిని మొదట రూ.500 కోట్లతో ప్రారంభించాలని ప్రతిపాదించారు. మైనింగ్ లైసెన్స్‌దారుల నుంచి వసూలు చేసే 2శాతం లెవీతో దీనికి నిధులు అందుతాయి. దీనికి 50 ఏళ్ల పాటు చట్టబద్ధత ఉంటుంది. గతంలోని చట్టంలో ఇది 30 ఏళ్లు మాత్రమే ఉండేది.

గతంలో మాదిరి లైసెన్సుల పునరుద్ధరణ ఉండదు. కేవలం మళ్లీ వేలం పాటను నిర్వహించడం మాత్రమే ఉంటుంది. గతంలో ఉన్న రెండంచెల విధానం స్థానంలో కొత్త లైసెన్సింగ్ విధానమైన ప్రాస్పెక్టింగ్ కమ్ మైనింగ్ ఉంటుందని బిల్లులో పేర్కొన్నారు. ఈ మైనింగ్ మరియు ప్రాస్పెక్టింగ్ కమ్ మైనింగ్ లైసెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం మరో పార్టీకి బదలాయించవచ్చు. అలాంటి బదలాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం రుసుము కూడా వసూలు చేయవచ్చు.

నోటిఫైడ్ ఖనిజాలైన ఇనుప ఖనిజం, సున్నపురాయి, మాంగనీసు, బాక్సైట్‌లకు ముందస్తు లైసెన్సింగ్ ఉండదు. వాటికి మైనింగ్ లైసెన్సులను వేలం ద్వారా మంజూరు చేస్తారు. ఇక నాన్-నోటిఫైడ్ ఖనిజాల విషయానికి వస్తే, వాటికి ప్రాస్పెక్టింగ్ కమ్ మైనింగ్ లైసెన్సు అవసరముంటుంది. అక్రమ మైనింగ్, నిబంధనల ఉల్లంఘన, అనుమతి లేకుండా ప్రవేశం లాంటి కేసుపెట్టదగిన నేరాలకు రెండేళ్ల జైలుశిక్ష మరియు/లేదా జరిమానాతో శిక్షించే అవకాశముంది. ఇలాంటి కేసుల విచారణ కొరకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కోర్టులను కూడా ఏర్పాటు చేయవచ్చు.

**ఈ ప్రతిపాదిత బిల్లులో అనేక లోటుపాట్లున్నాయి. వాటిలో కొన్ని:**

ఎ) పాస్పెక్టింగ్ కమ్ మైనింగ్ ప్రయోజనకరం కాదని జియోసైంటిస్టులు మరియు టెక్నాలజిస్టుల సొసైటీ (SGAT) అభిప్రాయపడింది. మొదట ఆ రిజర్వ్ లాభదాయకమని తెలిస్తే తప్ప ఆ లైసెన్సును తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవచ్చు. దీనిని జనవరి, 2015లో గుర్తించారు. (బి) మార్చి, 2015లో బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినపుడు, కొంతమంది ఎంపీలు ప్రతిపాదించిన మార్పులకు కేంద్రం అంగీకరించలేదు. ఈ బిల్లు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో జోక్యం చేసుకుంటోందని వారు ఆరోపించారు. మైనింగ్ కారణంగా స్థానచలనం పొందే గిరిజనుల సమస్యలను ఈ బిల్లులో ప్రస్తావించలేదని వారు అభిప్రాయపడ్డారు. (సి) 50 ఏళ్ల పాటు లైసెన్సులు ఇవ్వడమనేది మరీ దీర్ఘకాలంగా భావించడం జరిగింది.

మార్చి, 2015లో లోక్‌సభలో ఈ సవరణలకు ఆమోదం లభించింది. ఆ తర్వాత రాజ్యసభ మే, 2016లో వాటికి ఆమోదం తెలిపింది. దీనిలోని ముఖ్యాంశాలు – ఈ చట్టం ద్వారా క్యాప్టివ్ మైనింగ్ లీజులు కలిగిన కంపెనీల మెర్జర్‌ను అంగీకరించారు. ఈ బిల్లులో మైనింగ్ ఏరియా అనగా – మైనింగ్ కార్యకలాపాలు చేపడుతున్న ప్రదేశంగా వివరణ ఇచ్చారు.

ఈ విధంగా, మైనింగ్ రంగాన్ని నియంత్రించే క్రమంలో అత్యంత సుసంపన్నమైన ఖనిజాలు కలిగిన, ప్రాచీన అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసీలకు ఎలాంటి రక్షణా లేదని ఈ చట్టంలోని లోపాలు ఎత్తి చూపుతున్నాయి. ఇలా దోపిడీ చేసేవారు, దోపిడీకి గురయ్యే వారి మధ్య నేటికీ పోరాటం కొనసాగుతూనే ఉంది. *

# భద్రాద్రి గ్రామైక్య సంఘం

**భ**ద్రాద్రి గ్రామైక్య సంఘం (VO) కొత్త గుంపు గ్రామం, జనంపేట గ్రామపంచాయతీ, పినపాక మండలం, ఖమ్మం జిల్లాలో ఉంది. ఈ సంఘంను 2005 సం॥రంలో ఏర్పడింది. దీనిని 2009లో మ్యాక్స్ చట్టం క్రింద రిజిష్టర్ చేయబడింది. ఈ VO నందు 26 స్వయం సహాయక సంఘాలు (SHGలు), రెండు వృద్ధుల స్వయం సహాయక సంఘాలు (ESHGలు) ఉన్నాయి. ఇట్టి VOలో మొత్తం సభ్యులు 273.

**ఆఫీసు బేరర్లు:** అధ్యక్షులు- అనిత, కార్యదర్శి- అమీనా, కోశాధికారి-పద్మ మరియు గ్రామైక్య సంఘం సహాయకురాలు (VOA)-శివలీల VOకు సంబంధించి పుస్తకాలను చూస్తుంది. అదేవిధంగా మొబైల్ బుక్‌కీపింగ్, సమావేశ తీర్మానాలను కూడా రాస్తుంది. అందుకుగాను VO ద్వారా నెలకు రూ.800లు వేతనంగా పొందుతుంది.

VO సమావేశం ప్రతినెల 11వ తేదీన అంగన్‌వాడీ భవనంలో ఆఫీస్‌బేరర్లు మరియు కార్యనిర్వాహక సభ్యులతో నిర్వహించబడుతుంది. అదేవిధంగా జనరల్‌బాడీ సర్వసభ్య సమావేశం సభ్యుల అవసరాల మేరకు జరుగుతుంది. ఈ VOలో చేరే సమయంలో SHGలు తమ సభ్యత్వ రుసుము రూ.100/-లు చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా VOలో సామాజిక పెట్టుబడి నిధి (CIF) కింద రూ.3 లక్షలు, స్త్రీనిధి కింద రూ.6,40,000 ఉన్నాయి. మండల సమాఖ్య ద్వారా ఈ VO రూ. 3 లక్షలు రుణంగా తీసుకుంది. ఇట్టి VO పినపాక SBH బ్యాంకు ద్వారా లావాదేవీలను నిర్వహిస్తుంది. ఈ VO ద్వారా SHGలకు రూ.1/- వడ్డీతో రుణాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందుకుగాను నెలకు రూ.1800ల VO వడ్డీని పొందుతుంది. ఇట్టి మొత్తంలో VOA వేతనం, ఆఫీస్ బేరర్ల ప్రయాణ ఖర్చులకు ఉపయోగిస్తుంది. అదేవిధంగా SHGలు ట్రైబల్ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్టు (TRIGP), సెర్ప్ నుండి KRuSHE ప్రాజెక్టు క్రింద రుణాలను పొందుతున్నారు.

VOలో 4 ఉపకమిటీల ద్వారా కార్యకలాపాలను విస్తృతం చేస్తున్నాయి. అవి: ఇన్సూరెన్స్ కమిటీ: ఇది ఆమ్‌ఆద్మీ భీమా యోజన, అభయహస్తం పథకాలను సభ్యులకు అందేలా చూస్తుంది. సామర్థ్యాలు పెంచే కమిటీ: ఇది SHGల పొదుపు, రుణాలు చెల్లింపులు సక్రమంగా చూసి వాటి బలోపేతానికి మరియు సాధికారతకు దోహదపడుతుంది. రికవరీ కమిటీ: ఇది డిపాల్ట్ అయిన రుణాలను తిరిగి చెల్లించేలా పనిచేస్తుంది. జెండర్ కమిటీ: ఇది స్త్రీల సమస్యలపై పనిచేస్తుంది. ✷



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**మ**హాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) ఖమ్మం జిల్లా, పినపాక మండలం, జనంపేట గ్రామ పంచాయతీకి చెందిన కొత్తగుంపు గ్రామంలో ఏప్రిల్ 2006 నుండి విజయవంతంగా నడుస్తుంది. ఇట్టి పథకం కింద గ్రామంలో 250 మంది లబ్ధిపొందుతున్నారు. వీరు 15 శ్రమశక్తి సంఘాలు (SSS)గా ఏర్పడి ఉపాధి హామీ పనులను చేపడుతున్నారు.

ఈ పథకం ద్వారా గ్రామస్థులు మట్టి రోడ్లు వేయటం, కందకాలు త్రవ్వటం, ఫీడర్ ఛానల్ పనులు చేయడం, నీటికుంటలు ఏర్పాటు మరియు సంరక్షణ, టేకు మొక్కల నాటడం, చెరువు పూడిక తీయటం వంటి పనులను చేస్తున్నారు.

ఇట్టి పనులను అదనపు ప్రాజెక్టు అధికారి-జ్యోతి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ సమన్వయంతో జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలోని పనులను ఫీల్డ్ అసిస్టెంట్ నిర్దేశించిన కొలతల మేరకు ఉపాధి కూలీలు పనిచేసి ఉపాధిని పొందుతున్నారు. ఇట్టి పనుల పనితీరును పై అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. తద్వారా కూలీలు రోజుకు ఒక్కరికి రూ.150-160ల వరకు పొందుతున్నారు. ఇట్టి మొత్తంను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్‌లో చేరవేయటం జరుగుతుంది.

ప్రధానంగా ఉపాధి హామీ పనులు జనవరి నుండి మే నెల వరకు జరుగుతున్నాయి. వేసవి కాలంలో ఉదయం 7గం॥ల నుండి 11గం॥ల వరకు జరుగుతున్నాయి. ఈ విధంగా కొత్తగుంపు గ్రామస్థులు ఉపాధిహామీ ద్వారా మంచి లబ్ధిని పొందుతున్నారు. ✷



## జనంపేట గ్రామపంచాయతీ

**జ**నంపేట గ్రామ పంచాయతీ, పినపాక మండలం, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఉంది. ఈ గ్రామపంచాయతీకి 1కి॥మీల దూరంలో కొత్తగుంపు గ్రామం ఉంది. ఇట్టి గ్రామపంచాయతీ పరిధిలో 14 వార్డులు, 1200 జనాభాతో ఉండగా 150 కుటుంబాలు ఉండగా, ఈ కొత్తగుంపు గ్రామంలో 450 జనాభా ఉంది. ఇట్టి గ్రామంలో SC, BC, OCలు అధికంగా ఉన్నారు.

జనంపేట సర్పంచ్ మరియు వార్డుమెంబర్లు పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగా కొత్తగుంపు గ్రామాన్ని కూడా అభివృద్ధికి పాటుపడుతున్నారు. ముఖ్యంగా జనన, మరణ ధృవీకరణ పత్రాలు, స్థానిక ధృవీకరణ పత్రాలను కొత్తగుంపు గ్రామం పంచాయతీ నుండి పొందుతుంది. అంతేగాకుండా ఈ కొత్తగుంపు గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, త్రాగునీరు, కాంక్రీట్ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ సేవలు, పోస్టల్ సేవలు మరియు మెరుగైన రవాణా సేవలు ఉన్నాయి.

జనంపేట పంచాయతీ ద్వారా కొత్తగుంపు గ్రామం ఆసరా పింఛన్ల లబ్ధిని సుమారు 100 మంది (వృద్ధులు, వితంతువులు, వికలాంగులు) పొందుతున్నారు. అదేవిధంగా ఈ గ్రామం 250 మంది ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డులను కలిగి ఉపాధి హామీ పనులను పొందుతున్నారు. మరియు 150 రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటర్‌కార్డులను వంటివి పొందుతున్నారు. ఈ విధంగా జనంపేట గ్రామ పంచాయతీ కొత్త గుంపు గ్రామ ప్రజలకు పలు రకాల సేవలను అందజేస్తుంది. ✷

# పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PPACS), పోచంపల్లి గ్రా & మం, నల్లగొండ జిల్లాలో ఉంది. PPACS మండల పరిధిలోని మూసీ ఆయకట్టులోని 16 గ్రామాలకు తన సేవలను అందిస్తుంది. ముఖ్యంగా ఈ PPACSలో 6500 మంది రైతులు ప్రధానంగా వరి పంటను పండిస్తున్నారు. ఈ PPACSలోని సభ్యులైనటువంటి రైతులకు ప్రభుత్వం రాయితీతో కూడిన ఎరువులను, నాణ్యమైన ధృవీకరణ విత్తనాలను అందిస్తుంది. అదేవిధంగా రైతులకు తక్కువ వడ్డీతో కూడిన రుణ సౌకర్యాలను మరియు ట్రాక్టర్ రుణాలను అందిస్తుంది. ఇట్టి రుణాలు ప్రభుత్వ/ప్రైవేట్ రంగంలోని బ్యాంకుల కంటే తక్కువ వడ్డీతో అందిస్తుంది.

ఈ PPACS 30 సభ్యులతో కూడిన పాలకవర్గం, 11 మంది డైరెక్టర్లు. దీనికి అధ్యక్షులు – మర్రి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు – ఎన్. రాములు, కార్యదర్శి – బాల్‌రెడ్డిలు ఉన్నారు. దీనిని ప్రతి 5 సంIIలకు ఒకసారి సంఘ సభ్యులచేత ఎన్నుకోబడతారు. జనరల్‌బాడీ సమావేశం ప్రతి సంIIరం 2 సార్లు (మార్చి మరియు సెప్టెంబర్) జరుగుతుంది. PPACS జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో సంఘ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2015-16 రబీ సీజన్‌కుగాను 1,01,000 క్వి॥ వరిని కొనుగోలు చేయగా, ఖరీఫ్ సీజన్‌లో 1,04,000 క్వి॥ ధాన్యంను కొనుగోలు చేసింది. ఇట్టి కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్మిన రైతులకు డబ్బులను ఆన్‌లైన్ ద్వారా తమ బ్యాంక్ ఖాతాలలో వేయటం జరుగుతుంది. దీనికిగాను జిల్లా పౌరసరఫరాలశాఖ మరియు సహకార బ్యాంక్, భువనగిరి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఇట్టి సేవల వల్ల రైతులకు PPACS ద్వారా జవాబుదారీతనం పెరిగింది.

ఈ PPACS క్వింటాల్‌కు రూ.30ల కమీషన్ పొందుతుంది. క్రితం సంవత్సరం రూ.1,60,00,000ల కమీషన్‌ను ధాన్యం కొనుగోలు ద్వారా పొందటం జరిగింది. ఈ మొత్తంను రైతులకు రుణాల రూపంలో అందిస్తుంది. PPACS రైతులకు, ప్రభుత్వానికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తుంది. ముఖ్యంగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం అందించేలా కృషిచేస్తుంది. దీనికి పాలకవర్గం వ్యవసాయ విస్తరణ అధికారి, సాంకేతిక సిబ్బంది సమన్వయం దోహదపడింది. ఈ PPACS ద్వారా రిజిష్టరైనటువంటి రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తుంది. సహజ మరణంకుగాను రూ.10 వేలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.లక్ష వరకు అందిస్తుంది. ఇప్పటివరకు ఒక సహజమరణం, రెండు ప్రమాద మరణాలు నమోదుకాగ సంబంధిత కుటుంబాలకు బీమా మొత్తాన్ని అందించింది. ఈ విధంగా వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సహిస్తూ వివిధ రకాల సేవలను అందిస్తుంది. ✸



# పీపుల్స్ కల్చరల్ సెంటర్

పీపుల్స్ కల్చరల్ సెంటర్ (PECUC) అను స్వచ్ఛంద సంస్థను 1990 సంIIరంలో ఒడిషా రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ జెండర్, న్యాయ సంబంధ, మానవ హక్కుల వంటి విషయాలపై పనిచేస్తుంది. ముఖ్యంగా ఈ PECUC బాలల హక్కులు, జీవనోపాధులు, అత్యవసర నిర్వహణ, వృద్ధాప్య సంరక్షణ, మహిళ సాధికారత వంటి అంశాలతో తన కార్యక్రమాలను ఒడిషా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పనిచేస్తుంది.

బాలల హక్కులు: PECUC పిల్లల హక్కుల అభివృద్ధి కోసం కృషిచేస్తుంది. అందుకుగాను, పిల్లలకు విద్యను అందించేందుకు శ్రద్ధ అభియాన్ ఏర్పాటు చేసింది. ఇది తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన ఖోర్ధ జిల్లాలో పిల్లలకు విద్యను అందిస్తుంది. ప్రస్తుతం 84 శ్రద్ధ అభియాన్ కేంద్రాల ద్వారా పాఠశాల పూర్వవిద్యను అందించటం మరియు పిల్లలను నియమిత పాఠశాలలో చేర్చటం జరిగింది. ముఖ్యంగా ఈ సంస్థ బ్రిడ్జికోర్సును అందించడం ద్వారా పిల్లల యొక్క డ్రాపౌట్‌ను తగ్గిస్తుంది. అంతేగాకుండా 6-18 సంIIలలోపు పిల్లలకు శిశు సభలను ఏర్పాటుచేసేందుకు ప్రోత్సహిస్తుంది.

జీవనోపాధులు: PECUC తన పరిధిలోని ప్రాంతంలో ప్రజలకు వివిధ రకాల జీవనోపాధులను అందించటం. ముఖ్యంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, పశుపోషణ, ఉద్యానవన రంగం, భూ మరియు నీటి నిర్వహణ కార్యక్రమాలు ఉన్నాయి. అంతేగాకుండా ఇది సాంకేతిక, ఆర్థిక, నిర్వహణ పరమైన సహాయ సహకారాలను అందిస్తుంది.

అత్యవసర నిర్వహణ: PECUC తన కార్యక్రమాలను తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతుంది. ముఖ్యంగా విపత్తు నిర్వహణకుగాను బాధితులకు పునరావాసం, మళ్ళీ వారు నోపాధులను పొందేవిధంగా చూడటం జరుగుతుంది.

వృద్ధుల సంరక్షణ: PECUC వృద్ధుల హక్కులు మరియు వారి సంరక్షణ, మంచి వాతావరణంను కల్పిస్తుంది. అంతేగాకుండా హెల్పేజ్ ఇండియా సంస్థ ద్వారా వృద్ధుల కొరకు 'అస్థిత్వ కార్యక్రమం'ను పటానా బ్లాక్, కియోంజర్ జిల్లాలో నిర్వహించటం జరిగింది. ఇప్పటివరకు సంబంధిత 12 గ్రామాల్లో 1126 వృద్ధులను గుర్తించటం, 75 వృద్ధుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది.

మహిళా సాధికారత: PECUC మహిళల స్వయం సహాయక సంఘాల(ESHG)ను ఏర్పాటు చేసి మహిళలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు కృషిచేస్తుంది. అంతేగాకుండా, SHGలను బలోపేతం చేస్తూ, మహిళల హక్కులు, జెండర్, మహిళల నిర్ణయాధికారం పెంపొందించేలా కృషి చేస్తుంది. అదేవిధంగా మెరుగైన జీవనోపాధులను పొందేందుకు మహిళలకు పలురకాలైన వ్యాపార/రంగాల శిక్షణలను ఇవ్వటం జరిగింది. అవి వరుసగా చేపల పరిశ్రమ, పౌల్ట్రీ, డెయిరీ మేనేజ్‌మెంట్, వెదురుతో చేసిన అల్లికలు మొ.వి. విభాగాలు ఉన్నాయి.

PECUC సాధించిన విజయాలు: ఇది నా ఓటు నా దేశం (మై ఓట్ ఫర్ మై కంట్రీ) అనే కార్యక్రమం చేసినందుకు భారత ఎన్నికల సంఘం నుండి 'జాతీయ ఉత్తమ సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్' అవార్డును 2015ను పొందింది. ✸

# మొబైల్ ఫుడ్ సెంటర్

**మొ**బైల్ ఫుడ్ సెంటర్ అనునది ప్రపంచీకరణ నేపథ్యంలో నూతన జీవనోపాధిగా ఏర్పడి లక్షలాది మందికి జీవనోపాధులను కల్పిస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫుడ్ సెంటర్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకొని, తక్కువ ధరలో మంచి నాణ్యమైన ఆహారంను అందిస్తూ సగటు మధ్య తరగతి, నిరుపేదల మన్నలను పొందుతుంది. వినియోగదారులు తమదైనందిత కార్యక్రమాలలో బిజీగా ఉండటంతో వంటచేసేందుకు అంతగా సుముఖతను చూపట్లేదు. అందుకుగాను మొబైల్ ఫుడ్ సెంటర్‌ను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఆఫీస్ పనిమీద బయటికి వెళ్ళేవారు, ప్రయాణికులు, కారు, ఆటో డ్రైవర్లు, పలురకాల ఉద్యోగం చేసేవారు ఎక్కువగా ఈ సెంటర్‌ను ఆశ్రయిస్తారు. ఇట్టి వినియోగదారులలో మంచి హోటళ్ళలో భోజనం చేద్దామనుకున్నప్పటికి సరిపడ డబ్బులు లేకపోవడంతో ఎక్కువగా ఇలాంటి చిన్న చిన్న మొబైల్ ఫుడ్ సెంటర్లను ఆశ్రయించి తమ ఆకలిని తీర్చుకుంటున్నాను.



ఈ సెంటర్లు చిన్న చిన్న తోపుడు బండీలపై నడపడం జరుగుతుంది. దీనికి అద్దె, టాక్సీలు, విద్యుత్తు బిల్లులు మరియు ఇతరత్రా లేకపోవడంతో తక్కువ ధరలతో వినియోగదారులకు రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నాయి. ఇది వినియోగదారులకు చక్కని వరంగా చెప్పవచ్చు. ఇట్టి సెంటర్లు ఎక్కువగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థల ప్రాంగణాలు, పబ్లిక్ ప్రదేశాలలో ఏర్పాటు చేసుకుంటారు. ఈ సెంటర్లు భోజనంతోపాటు, టిఫిన్లు, కర్రీపాయింట్, మిర్చి-బజ్జీలు, టీ-కాఫీ మరియు జ్యూస్‌లు మొ.వి. అమ్ముతూ అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు.

ఇట్టి వ్యాపారం ద్వారా పలురకాలైన వ్యాపారులకు జీవనోపాధులను కల్పిస్తోంది. అవి: తోపుడు బండి తయారు చేసేవారు, కిరాణ షాపులకు, కూరగాయలు అమ్మేవారు, రైతులు, చికెన్-మాంసం అమ్మేవారు, గొర్రెల కాపరులు, చేపలు పట్టేవారు-అమ్మేవారు, గ్యాస్ సిలిండర్ అమ్మేవారు, వంట చెరుకు అమ్మేవారు, పేపర్ గ్లాసులు/ప్లేట్లు అమ్మేవారు, పాతపేపర్లు అమ్మేవారు, డ్రింకింగ్ వాటర్ సప్లై చేసేవారు, కుర్చీలు అమ్మేవారు, వంటమనిషి, సహాయకుడు, క్యాషియర్, క్లీనర్, వెహికిల్ ఏజెంట్, రెంటల్స్‌లందరికి ఉపాధిని కల్పిస్తోంది.

మొబైల్ ఫుడ్ సెంటర్‌లో ప్లేట్ భోజనం రూ.40లు (శాఖాహారం), రూ.60-80లు (మాంసాహారం) ఉంటాయి. ఈ సెంటర్లు మధ్యాహ్నం 12:00గం॥ల నుండి 3:30గం॥ల వరకు మరియు రాత్రి 7:30గం॥ల నుండి 9:00గం॥ల వరకు నడుపుతారు. ఈ వ్యాపారం చేసే యజమాని రోజుకు రూ.300-600ల వరకు సంపాదిస్తారు. ఇట్టి సంపాదన వినియోగదారుల సంఖ్య. ఆహార నాణ్యత, రుచి మీద ఆధారపడి ఉంటుంది.

ఇట్టి వ్యాపార నిర్వహణకుగాను స్థానిక గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ నుండి అనుమతి, లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇట్టి వ్యాపారం రద్దీ ప్రదేశాలలో నిర్వహించటం వల్ల ట్రాఫిక్ జాం కావటం, ఆహార సంబంధిత చెత్తను వేయటం వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఈ విధంగా మొబైల్ ఫుడ్ సెంటర్ వ్యాపారం నూతన జీవనోపాధిగా ఏర్పడి లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తూ హోటళ్ళతో పోటీని తట్టుకొని ప్రజలకు మంచి నాణ్యమైన, రుచితో కూడిన ఆహారాన్ని అందిస్తూ పేదలు, సగటు మధ్యతరగతి వారికి ఆకలిని తీరుస్తూ ప్రజల మన్నలను పొందుతుంది. ✸

## వ్యాపారం

**వ్యక్తిగత**



సముద్ర కర్పూరాలు (గువ్వలు) అమ్మడం

**సమిష్టి**



శిరూర్‌లో SHG ద్వారా కొబ్బరి పీచుతో త్రాడు తయారీ

**జీవన తంత్రం**

# ఆలోచనే విజయానికి సోపానం

శ్రీనాథుడు తన జీవితకాలమంతా దర్జాగా గడిపిన ఏకైకా తెలుగుకవి. ఈ పండితుడు ఏ రాజస్థానాలలోనికి వెళ్ళినా, గ్రామాంతరాలకూ వెళ్ళిన మరే పనిమీద అవతలకు వెళ్ళినా సవ్వారీమీద వెళ్ళేవాడు. సంపన్నుడు కావటంవల్ల సవ్వారీని మోసేందుకు కొందరు బోయీలను జీతాలిచ్చి పోషించేవాడు. పాడిపంటలకు, సిరిసంపదలకు ఏవిధమైన లోటూ లేని ఆ మహాకవి ఇంట ఎంతోమంది నౌకర్లుండేవారు. ఆయన జీవితం మహారాజ భోగాలతో సాగుతుంది.

శ్రీనాథుని పాడిపశువులలోని ఒక ఆవు తప్పిపోయింది. అది ఎంతకూ ఇల్లు చేరలేదు. బోయీలు తప్ప నౌకర్లు మరెవ్వరూ అప్పుడింటిలో లేరు. అందువల్ల శ్రీనాథుడా బోయీలను పిలచి "నాయనలారా మన కర్రి ఆవు త్రోవతప్పి ఎక్కడో చిక్కుపడిపోయింది. కనుక మీరు నలుగురు నాలుగు ప్రక్కలకు పోయి దానిని వెతికి తీసుకురండి" అని చెప్పాడు. అప్పటికే చాలా రోజులుగా ఇంటివద్దకే ఊరికే కూర్చొని ఉంటున్న ఆ బోయీలు బద్ధకించి, ఆ పని చెయ్యటం తమకు తగిన పని కాదని అభిప్రాయపడి "స్వామీ! మేము బోయీలము కానీ పాలేరులు కాము. అది మా పని కాదు. సవ్వారి మోయుటే మాపని మాకు మరొక పని చెప్పుట పాడికాదని పండితులు తమరెరుగరా? దయచేసి మాకాపని చెప్పకండి" అన్నారు. వారి మాటలను విన్న శ్రీనాథుడు సోమరులై వారలా అంటున్నారని గుర్తించి, వారికి తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

"బోయిలూ! మీరన్నమాట నిజమే మీకు మరోపని చెప్పుట అనుచితమే ఇంట పాలేరులెవ్వరూ లేరు. అవును వెతుకుకొనుట నాకు తప్పదు గదా! కనుక నేనే బయలు దేరుతాను. నా సవారీని సిద్ధం చేయండి" అని చెప్పి శ్రీనాథుడు ఆవు కొరకు పల్లకిలో బయలుదేరాడు.

పాపమా బోయిలూ పల్లకినీ మోస్తూ ఊరంతా ఎంత తిరిగినా ఆవు దొరకలేదు. ఈ వీధి కాదని ఆ వీధి, కాదని మరో వీధి ఇక్కడకు అక్కడకు అని శ్రీనాథుడు వెళ్ళమంటున్న తావులకల్లా వెళ్ళారు. ఎంతకూ ఆవు కనబడలేదు. పాపమా బోయీలు అలసిపోయారు. "స్వామీ! ఇక మేం తిరగలేం" అన్నారు. "అదేమన్న మాటయ్యా సవారీ మోయడానికే కదా మీకు నేను జీతం ఇస్తున్నది. మరో పనేది మీకు నేను చెప్పలేను కదా! మీ పనిని మీరు చెయ్యనంటే ఎలా? ఆవు దొరికే పర్యంతం వరకు నన్ను మీరు నలుప్రక్కలకు తీసుకు వెళ్ళవలసిందే" అన్నాడు.

మరోమాట చెప్పలేక వాళ్ళు పల్లకీను మోస్తూనే ఉన్నారు. శ్రీనాథుడు అటు, ఇటు వేగంగా అంటూ వాళ్ళను తిప్పుతూనే ఉన్నాడు. బోయీలకు ఓపికపోయింది. అడుగు వెయ్యలేకపోతున్నారు. ఆయన వెళ్ళమన్నప్పుడు ఆవును వెదకడానికి వెడితేనే బాగుండేది. మోత బరువు కూడా పెట్టుకున్నాం అని పశ్చాత్తాపపడ్డారు.

తమ పొరపాటును తెలుసుకున్న బోయీలు "దొరా! మమ్మల్ని మన్నించండి. తొందరపడి తమతో అవిధేయతగా మాట్లాడాం తిరిగి వెతికితే తీరేదానికి మాటజారి మెడమీదకు బరువు కూడా తెచ్చుకున్నాం. మాకు బుద్ధి వచ్చింది. మేమే తిరిగి వెదకి ఆవును ఇంటికి చేరుస్తాం. ఇక ఎప్పుడు మాపని కాదని తప్పించుకోం మమ్మల్ని క్షమించండి" అన్నారు.

శ్రీనాథుడు వాళ్ళకు బుద్ధొచ్చినందుకు ఆనందించి ఇంటికి చేరుకున్నాడు. బోయీలు సవారీని ఇంటిదగ్గర వదిలి ఆవును వెదికేందుకు నలుగురు నాలుగు దిక్కులకు బయలుదేరారు. వెతికి ఆవును పట్టుకొని ఇంటికి తెచ్చారు. వారిని చూచి శ్రీనాథుడు "ఇలా సునాయాసంగా తీరేదానికి మరింత బాధను మాటజారి తెచ్చుకున్నారు. ఇది నాపని, వాడి పని అని వాదులాడుకోవడం కన్నా, ఆ పని ఏమిటో ఆలోచించుకుని పని చెయ్యాలి. పని ఎగవెయ్యడానికి కుంటి సాకులు చెబితే తంటా తప్పదు" అని ప్రభోదించాడు. ✷

**వ్యాపారం**

**సామాజిక**




క్యాండిల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గిరిజన పిల్లలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ




ఆగస్టు 19, అంతర్జాతీయ మానవతా దినోత్సవం

క్లాసిక్ పుస్తకం

## ది కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా




ప్రపంచంలో కెల్లా స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య లిఖిత పూర్వక అతి పెద్ద రాజ్యాంగమే భారత రాజ్యాంగం. ఇది సమాఖ్య మరియు ఐక్యత, సౌలభ్యం మరియు దృఢత్వంను అందిస్తుంది. భారత రాజ్యాంగం అమలైనప్పటి నుండి అనగా 26 జనవరి, 1950 భారత ప్రభుత్వ దిశ మరియు పురోగభివృద్ధి భారత రాజ్యాంగం ఆధ్వర్యంలోనే జరుగుతుంది.

భారత రాజ్యాంగం ప్రస్తుతం (సెప్టెంబర్ 2012) 25 భాగాలు కలిగి, 448 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్ళు, 5 అనుబంధాలు, 100 సవరణలను కలిగి ఉంది.

ఈ పుస్తకం వివిధ భాగాలుగా విభజించబడి ఒక్కో భాగం ఒక్కో అంశం గురించి వివరిస్తుంది. అవి:

భారత భూభాగ పరిధి, పౌరసత్వం, ప్రాథమిక హక్కులు, నిర్దేశిత నియమాలు, ప్రాథమిక విధులు, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర కార్యనిర్వాహణ శాఖ, రాష్ట్రపతి, ప్రధాని, మంత్రి మండలి, అటర్నీ జనరల్, కేంద్ర శాసన నిర్మాణశాఖ, రాష్ట్రపతి ఏర్పాటు, అధికారాలు, న్యాయశాఖ, రాష్ట్రప్రభుత్వం, గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి మండలి, అడ్వకేట్ జనరల్, రాష్ట్ర శాసన నిర్వాహణ, విధాన సభ మరియు విధాన పరిషత్, గవర్నర్ శాసన నిర్మాణ అధికారాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, పంచాయతీ రాజ్ వ్యవస్థ, షెడ్యూల్డ్ కులాలు, తెగలు మరియు ప్రాంతాల పరిశీలన వివరాలు, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, శాసన సంబంధాలు, పరిపాలన సంబంధాలు, ఆర్థిక సంబంధాలు, ఆర్థికం, అప్పులు, ఆస్థి, హక్కులు, అవసరాలు, వివాదాలు, ఆస్థి హక్కు గురించి, వ్యాపారం, వాణిజ్యం, అంతర్ రాష్ట్ర వ్యాపార వాణిజ్యాలు, కేంద్ర రాష్ట్ర సర్వీసులు, ఎస్సీ, ఎస్టీ మరియు ఓబీసీలకు ప్రత్యేక సదుపాయాలు, రాజ్యాంగం పేరు, అమలులోకి వచ్చుట మొ.వి. వాటి గురించి వివరించింది.

భారత రాజ్యాంగం తెలుసుకోవాలనుకునేవారికి ఈ పుస్తకం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ✷

లేటెస్ట్ పుస్తకం

## ఫోర్జ్ యువర్ ఫ్యూచర్

రచయిత - డా॥ APJ అబ్దుల్ కలాం




డా॥ అబ్దుల్ కలాం గారు ఈ-మెయిల్ ద్వారా, ముఖాముఖి సమావేశాలు మరియు ఫేస్‌బుక్ ద్వారా ప్రజలతో వారి సమస్యలపై పరస్పరం జరిపే సంభాషణలు మరియు వాటికి ఆయన ఇచ్చే పరిష్కారాలు అన్ని కలిపి ఒక పుస్తకం రూపొందించారు.

సమస్యలు అనేవి మన జీవితాలలో జరిగే సంఘటనలు మరియు మనం ఉండే పరిస్థితులు అలాగే ప్రపంచంలో జరిగే ఏ విషయంలోనైనా మన ప్రక్రియ వలనే వస్తాయి. ప్రక్రియ అనగా ఆ సంఘటనలు లేదా పరిస్థితులను అర్థం చేసుకునే విధానం, ఆలోచనా మరియు స్పందించే విధానం ద్వారా ఏర్పడును. ఆ విధానాన్ని మార్చినట్లయితే సమస్యలు పరిష్కారమగునని కలాం గారు ఈ పుస్తకంలో వివరించారు. నీవు ఎక్కడ నుండి ప్రారంభించావు లేదా ఏమి సాధించావనేది గొప్ప విషయం కాదు, నీవు ఏమి సాధించాలని అనుకుంటున్నావు అన్నది ముఖ్యమని ఆయన వివరించారు. ఈ పుస్తకం ప్రజల స్వీయ అభివృద్ధికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ✷

లేటెస్ట్ పుస్తకం

## బిల్డింగ్ గోల్డెన్ ఇండియా

రచయిత: షాయిల్ కుమార్



రచయిత విద్యార్థి జీవితం, విద్యార్థుల నాయకునిగా, ఉద్యోగ అనుభవాలు మరియు ప్రపంచంలో నాలుగు ఖండాలలో నిర్వహించిన 100 ప్రశ్న పూర్వక సంభాషణల ఆధారంగా ఈ పుస్తకం వ్రాయబడింది. ఇది భారతదేశ భవిష్యత్తును మరియు దేశంలో గల 1.3 బిలియన్ల ప్రజల సమర్థతను గురించి తెలియజేస్తుంది. విద్యార్థులు, సమాజం, పరిశ్రమ మరియు దేశం అభిరుచులు ఉన్నత విద్యా వ్యవస్థ ద్వారా ఎలా అనుసంధానించబడింది. మరియు రానున్న 30-50 సం॥రాలలో భారతదేశం విద్యావంతం అయిన దేశంగా మరియు 700 మిలియన్ల ఉన్న యువతీ-యువకులు 1.3 బిలియన్ల చేరి వారి జీవితాలు మరియు వృత్తులలో స్థిర పడుదురు అని రచయిత ఈ పుస్తకం ద్వారా వివరించారు. రచయిత తన కలలను ముచ్చట్లు, కథలు, డేటా సేకరించటం, రోడ్ మ్యాప్‌లు వేయడం ద్వారా అందులో ప్రకాశవంతమైన ఇండియాను చూపించారు. భవిష్యత్తులో భారతదేశాన్ని ఉన్నతమైన దేశంగా చూడాలనే ఆసక్తితో కలలుగనే వారికి మరియు ప్రతి ఒక్క భారతీయుడికి ఉపయోగపడుతుంది. ✷

**ఈ-వనరులు**

విలువ గొలుసు - http://www.aksharakriti.org/magazines/doc_download/564-value-chain-analysis-of-tamarind-kondapur-village-1
ఉపరంగం - http://www.fao.org/3/a-ai563e/ai563e04.pdf
ఈ-పుస్తకం - http://www.trfa.org.uk/sixthform/wp-content/uploads/2014/07/HISTORY-What-is-history-E.H-Carr.pdf
వీడియో - https://www.youtube.com/watch?v=yVBR7fU8k5w

**అనుబంధాలు**

బృహత్ ప్రయత్నం : http://livelihoods.net.in/sites/default/files/pdf/jeevanopadhulu_egg_revolution_-_aug_2016_0.pdf
క్షేత్రం : http://livelihoods.net.in/sites/default/files/pdf/jeevanopadhulu_kshetram_indo-gangetic_plain_aug_2016.pdf
లైవ్లీహుడ్స్ మేనేజ్‌మెంట్ నోట్స్ : http://www.aksharakriti.org/magazines/doc_download/568-supplement-livelihoods-management-note-august-2016

**ఈ-కోర్సు**

ఈ-లైవ్లీహుడ్స్ లెర్నింగ్ కోర్స్ : క్యాప్సుల్ నెం: **337 - 352**
http://www.aksharakriti.org/magazines/doc_download/566-e-coursecapsule-no-337-to-352-august-2016

## 'యోగ'క్షేమం

*స్వాతంత్ర్య దినోత్సవం! రక్షా బంధన్! జీవన పర్యంత స్నేహాలు!*

ప్రముఖ్ స్వామి ఆత్మశాంతించుగాక!

పేదరిక నిర్మూలన–జీవనోపాధులు–అభివృద్ధి రంగాల్లో ఏవైనా 3 అంశాలను ఎంపిక చేసుకోవాల్సినట్లయితే అవి – కమ్యూనిటీకరణ, కలను రూపొందించటం, నాయకత్వం అయి ఉంటాయి.

**మన దేశంలో పేదరిక తగ్గింపు కొరకు ముఖ్యమైన మార్గదర్శకాలు –**

♦ *నిర్దేశించుకున్న కుటుంబాలను అన్నింటిని 2020/21 నాటికి చేరుకోండి– 2018/19 నాటికి అన్ని బ్లాకులలోకి పూర్తిగా చొచ్చుకుపోవాలి.*

♦ *రాష్ట్రాలలో ముఖ్యమైన మిషన్ నాయకత్వాన్ని, దేశవ్యాప్తంగా సుమారు 500 మందిని, ముఖ్యమైన స్థానాలలో నియమించాలి.*

♦ *దేశవ్యాప్తంగా ఏడాదికి కనీసం 500 మంది NFలను నియమించుకోవడం, చేర్చుకోవడం, ముఖ్యమైన స్థానాలలో నియమించడంలో సహకారం*

♦ *కమ్యూనిటీ ఆపరేషన్ మాన్యువల్ మరియు HR మాన్యువల్‌లను వెంటనే విడుదల చేయాలి.*

♦ *పర్‌ఫామెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను నెలకొల్పాలి, HRఆడిట్‌ను ప్రారంభించాలి.*

♦ *విస్తరణ, సమ్మిళితం మరియు పరిపూర్తి అనే వ్యవస్థను అభివృద్ధి చేయాలి. కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌ను మరియు శిక్షకులను వెంటనే సిద్ధం చేసుకోవాలి. అప్రెంటీస్‌షిప్ నమూనాలను ఉపయోగించుకోవాలి.*

♦ *వ్యవస్థాపక కార్యక్రమాల్లో సమ్మిళిత, లైంగిక, సామాజిక చేతన, ఆహారం, పోషకాహారం, ఆరోగ్యం, నీరు, పారిశుద్ధ్యం మరియు సామాజికాభివృద్ధి భాగంగా ఉండేట్లు చూద్దాం.*

♦ *బ్లాకులలో 18 నెలల 'విస్తరణ, సమ్మిళిత, పరిపూర్తి' అనే ప్రొటోకాల్స్‌ను అమలు చేద్దాం.*

♦ *వివిధ అవసరాల కొరకు కమ్యూనిటీ కేడర్(ప్రతి 10 మంది స్వయం సహాయక సంస్థల సభ్యులకొకరు)ను అభివృద్ధి చేసుకొందాం.*

♦ *కమ్యూనిటీ శిక్షణా కేంద్రాలు మరియు రాష్ట్ర/ప్రాంతీయ వనరుల కేంద్రాలను నిర్మించుకొందాం.*

♦ *పలు అంశాలలో ప్రావీణ్యమున్న రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్స్‌ను వెంటనే నియమించుకుందాం.*

♦ *జాతీయ స్థాయిలో నైపుణ్య సమూహాన్ని పెంపొందించుకుందాం.*

♦ *బ్లాక్ సీబీను అమలు చేయడానికి 40కి పైగా బ్లాక్ రిసోర్స్ పర్సన్స్‌ను అభివృద్ధి చేసుకొని, నియమించుకుందాం.*

♦ *బ్లాకులో ప్రవేశించిన మొదటి రోజే కమ్యూనిటైజేషన్ ప్రారంభిద్దాం.*

♦ *స్థానిక ప్రజలను మిషన్ యొక్క స్థానాలలో నియమించుకోండి.*

♦ *ప్రజలలో చైతన్యం తీసుకురావడం, సామర్థ్యాల నిర్మాణం మొదలైన మిషన్ అజెండాను వెంటనే కమ్యూనిటీకి అప్పజెప్పుదాం.*

♦ *అన్ని సంస్థలనూ వీలైనంత తొందరగా ఉపయోగించుకోవడం ప్రారంభిద్దాం.*

♦ *పేదరిక నిర్మూలన ప్రణాళికలు, ఏకీకరణ ప్రణాళికలను రూపొందించి, వాటిని ఒకే చోటికి చేర్చి, వాటిని అమలు చేయడం ప్రారంభిద్దాం.*

♦ *గ్రామస్థాయి జీవనోపాధులు, ఉపాధి ప్రణాళికను ప్రారంభించి, సమర్థంగా అమలు చేద్దాం.*

♦ *ఒక నిర్దిష్ట బాధ్యత అంటూ అప్పగించకుండా అంకిత భావం కలిగిన రాష్ట్ర యాంకర్ టీమ్ లీడ్(SATL)లను ప్రాంతీయ కేంద్రాలలో నియమిద్దాం. SATLలు తమ బహుళ–అంశాల బృందాలను నిర్మించుకోనివ్వండి. ప్రతి రాష్ట్రానికి ఒక మార్గదర్శకుడి (సీనియర్ ప్రొఫెషనల్) సహాయం పొందేలా ఏర్పాటు చేద్దాం.*

♦ *SA టీమ్‌లు క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించేందుకు నెలకు కనీసం 10 రోజులు రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతంలోనే ఉండేలా చూద్దాం.*

♦ ***రాష్ట్రాలకు అవసరమైన వాటిపై ఒక భవిష్యత్ ప్రణాళికను రూపొందించు కుందాం.***

♦ ***CLF మరియు BLFలు భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకొనేలా రాష్ట్రస్థాయి వర్క్‌షాపులు నిర్వహిద్దాం.***

♦ ***రాష్ట్ర మిషన్ నాయకత్వం కొరకు వీలైనంత త్వరగా జాతీయ వర్క్ షాపును నిర్వహిద్దాం.***

♦ ***సమాఖ్యల రిజిస్ట్రేషన్, బైలాస్, పుస్తకాలపై వీలైనంత త్వరగా జాతీయ వర్క్ షాపును నిర్వహిద్దాం.***

♦ ***ప్రారంభంలో PIP-PPA, VRP మరియు ఏకీకరణ ప్రణాళిలపై ప్రదర్శన ఏర్పాటు చేద్దాం.***

♦ *వివిధ అంశాలు/విషయాలను అభ్యసించేందుకు వర్క్ షాపులను నిర్వహిద్దాం.*

♦ *విజయవంతమైన అనుభవాలను (మంచి అలవాట్లను) అక్షరబద్ధం చేసి వాటిని ఇతరులతో పంచుకుందాం.*

♦ ***ఆరు నెలలకోసారి 3–5 సభ్యుల (SAలు, NMMU సభ్యులు, NRPలు, NIRD సెల్ సభ్యులతో) మిషన్‌లను ఏర్పాటు చేద్దాం.***

♦ *జాతీయ, ప్రాంతీయ/రాష్ట్రస్థాయి రైట్‌షాప్‌లను నిర్వహిద్దాం.*

♦ *రాష్ట్రాలలో ప్రగతి ఏ విధంగా ఉందో తెలుసుకొనే వ్యవస్థను నెలకొల్పుదాం.*

♦ *విస్తరణ – బ్లాకులు/క్లస్టర్లు, పరిపూర్తి: గ్రామాలు*

♦ *కమ్యూనిటైజేషన్ : బ్లాకులు*

♦ *COM అనుసరణ మరియు అమలు : రాష్ట్రాలు*

♦ *మానవ వనరుల సంబంధితమైనవి: సమస్య పరిష్కార వ్యవస్థ, లైంగిక వేధింపుల వ్యతిరేక కమిటీ, HR మాన్యువల్, పెర్‌ఫామెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్; రాష్ట్రాలలో మానవ వనరుల సంఖ్య*

♦ *సామర్థ్య నిర్మాణం: సిబ్బంది మరియు కమ్యూనిటి, క్యాలెండర్లు మరియు ఖర్చులు*

♦ *కమ్యూనిటీ శిక్షణ కేంద్రాలు, బ్లాక్ స్థాయిలో శిక్షకులు*

♦ *కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, శిక్షకులతో పాటు వివిధ స్థాయిలలో పలు అంశాలపై క్యాడర్ నిర్మాణం*

♦ *సభ్యులు, లీడర్లు, క్యాడర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ*

♦ *సంస్థలు: వాటి ఏర్పాటు, రిజిస్ట్రేషన్*

♦ *కమ్యూనిటీకి నిధులు*

♦ *వివిధ స్థాయిలలో* **త్రైమాసిక నివేదికలు** *సమర్పించేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటు*

♦ *కుటుంబస్థాయి, గ్రామం, బ్లాక్, రాష్ట్రస్థాయిలో ప్రణాళికలను* **ఏకీకృతం** *చేసేందుకు ఒక వ్యవస్థ ఏర్పాటు*

♦ *భారతదేశం మరియు మిలీనియం అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా నిధులను సమీకరించుకుందాం. గ్రామీణ పేదరిక నిర్మూలన కొరకు బ్యూరోక్రటిక్ మరియు రాజకీయపరమైన ఐక్యత సాధన*

♦ *రాష్ట్ర, జాతీయస్థాయిలో* ***పట్టణ పేదరిక నిర్మూలనతో పాటు ఇతర కార్యక్రమాలపై కలిసి పని చేసేట్లు చూద్దాం.***

ఈ మొత్తం కృషిని మనం 'పోర్ట్‌ఫోలియా 25' అని పేర్కొందాం. దీనికి మనం పట్టణ కోణాన్ని జోడిస్తే 'TRUE పోర్ట్‌ఫోలియో 25' అని పిలవచ్చు. దీనిలో 7 అంశాలుంటాయి – సూక్ష్మస్థాయి ఆలోచనలు మరియు స్థూల దృక్పథాలు; జీవనోపాధుల అభ్యాసం మరియు వనరులు; నైపుణ్యానికి సహకారం మరియు ఫెలోషిప్‌లు; మార్గనిర్దేశకత్వం, వ్యక్తులకు సహకారం; సంస్థలు మరియు ఎంటర్‌ప్రైజెస్; కలను రూపొందించడం మరియు దీర్ఘకాలిక భాగస్వామ్యం; కన్సల్టింగ్; జాతీయ నెట్‌వర్క్‌లు, సంస్థలు, సమాఖ్యలు. ఒక మార్గదర్శకుల బృందం ద్వారా దీనినంతా సంఘటితం చేయాల్సి ఉంటుంది.

కలిసి సాగేందుకు, పనులు చేసేందుకు, ఉత్సవం చేసుకొనేందుకు, జీవితాన్ని జీవించేందుకు మనకు 'TRUE పోర్ట్‌ఫోలియో 25'లో మనలాంటి వాళ్లు చాలా మంది అవసరం. మన జీవిత స్ఫూర్తి, జీవనం, జీవనోపాధులు, ఆధిపత్యం, నేతృత్వం, అభ్యాసం, ప్రేమ – ఇవన్నీ ప్రజలు తమ గుర్తింపు కొరకు పోరాటం కొరకు, ఐకమత్యం కొరకు, తమ హక్కులు, జీవితాలు, జీవనోపాధుల మెరుగు కొరకు, స్వేచ్ఛ మరియు ఇతర ప్రత్యామ్నాయాల కొరకు పోరాడేందుకు స్ఫూర్తినిస్తాయి. ఇది ఈ విశ్వం యొక్క పోరాటం. ఇదే విశ్వాందోళన, ఇదే కృష్ణయోగం.

మనం అక్కడికి చేరుకోగలమా? **ఆత్మయోగను అనుసరిస్తే అది సాధ్యమే.** మనం అంతర్ముఖులమైతే! మనం దారిని కనుగొంటే! మనం ప్రారంభిస్తే! మనం కలుపుకుంటే! మనం ఆచరిస్తే! మనం విశ్వసిస్తే! మనమంతా కేవలం ఆయన ఉపకరణాలమని కృష్ణుడు అంటాడు అందుకే మనమే ఆయన.

మా యోగ ప్రపంచంలోకి రండి. ఈ సృష్టిలో ఐక్యమయ్యేందుకు మరియు దాని ఉపకరణాలుగా మారేందుకు – **విశ్వసాక్షాత్కారయోగసిద్ధి**వైపుకు. అందుకు మీరెన్నడూ చింతించరు.

**–జి. మురళీధర్** ✸

*Note: We are requesting our partners to take over bringing out 'livelihoods' in local languages, with effect from October 2016. As part of this policy, we will not be attempting to give 'Jeevanopadhulu' from October 2016 directly on our own. Kindly note.*

అక్షర లైవ్లీహుడ్స్ ప్రైవేట్ లి॥ జీవనోపాధులు మరియు అభివృద్ధి రంగంలో **6** నెలల ఇంటర్న్‌షిప్‌ల కోసం ఆహ్వానిస్తుంది. ఆసక్తిగల అభ్యర్థులు  మీ CVలను పంపించగలరు.

ఈ మెయిల్: laxman26@gmail.com

aksharakriti@gmail.com, jeevanopadhulu@gmail.com

జీవనోపాధులు

... భవిష్యత్తు